17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,27 ఫిబ్రవరి 2024

ప్రజా ఫిర్యాదులకు ప్రత్యేక ప్రాధాన్యం

- కమిషనర్ జె. వెంకటరావు ఆదేశం - కార్పొరేషన్‌లో డయల్ యువర్ కమిషనర్, స్పందన

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదులకు ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాలు నిర్వహించారు. కమిషనర్ జే.వెంకటరావు, అదనపు కమిషనర్ సి.హెచ్. నాగ నరసింహారావు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.డయల్ యువర్ కమిషనర్‌కు 8, స్పందనకు 12 మంది వివిధ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. టిడ్కో పథకంలో చెల్లించిన సొమ్ములు వెనక్కు ఇవ్వాలని, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ ఇతర విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అక్కడే ఉన్న అధికారులను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను ఎప్పటికప్పుడు వేగంగా పరిష్కరించడంతోపాటు, అందుకు సంబంధించిన సమాచారాన్ని దరఖాస్తుదారులకు తెలియజేయాలని కోరారు. ప్రతి ఒక్క సమస్యకు నాణ్యమైన పరిష్కారాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. న్యాయపరమైన, ఆర్థిక పరమైన అంశాలు మినహా మిగిలిన సమస్యలకు సత్వర పరిష్కారాన్ని అందిస్తామని చెప్పారు. నగరపాలక సంస్థ కార్యాలయం వరకు రాలేని ప్రజలు స్థానికంగా ఉండే సచివాలయాల్లో కూడా దరఖాస్తులు అందజేయవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్యకుమారి, వివిధ విభాగాధిపతులు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

కాకినాడ జిల్లాలో జనసేనకు

బీటలు!

- టిడిపిలో అసంతృప్తి
- ప్రకటించిన సీట్లు నాలుగు
- ఒకచోట కోల్డ్ వార్
- మూడుచోట్ల బహిరంగ యుద్ధాలే

కాకినాడ,మేజర్‌న్యూస్ ప్రతినిధి : కాకినాడ జిల్లాకు సంబంధించి ఏడు నియోజకవర్గాలకు గాను ఉమ్మడి టిడిపి జనసేన పార్టీలు నాలుగు సీట్లను ప్రకటించాయి. ఇందులో కాకినాడ రూరల్ జనసేన; తుని, పెద్దాపురం, జగ్గంపేటలుతెలుగుదేశంపార్టీఅభ్యర్థులుగా ప్రకటించారు .అయితే తునిలో మాత్రం కోల్డ్‌వార్ జరుగుతోంది.పార్టీలో నెంబర్-2గా కొనసాగుతున్న యనమల రామకృష్ణుడు కుమార్తె దివ్యకు టికెట్ ప్రకటించారు. దీంతో ఈ టిక్కెట్ ఆశించిన యనమల రామకృష్ణుడు సోదరుడు కృష్ణుడుఎంతవరకుసహకరిస్తారన్నదిఅనుమానమే. గతంలోనే యనమల కృష్ణుడు బహిరంగంగా ఆరోపణలు చేశారు. అనంతరం సైలెంట్ అయ్యారు.ఈ నేపథ్యంలో టికెట్ ప్రకటన వెలువడింది. ఇంతవరకు కృష్ణుడు స్పందించలేదు. మిగిలిన మూడు నియోజకవర్గాల్లో బహిరంగ యుద్ధాలు జరుగుతున్నాయి. టిడిపి జనసేన పొత్తు ఎక్కడికి దారితీస్తుంది అన్నట్టుగాఈయుద్ధాలు జరుగుతున్నాయి.కాకినాడ రూరల్ నుంచి జనసేన అభ్యర్థిగా ఆపార్టీ రూరల్ఇంచార్జ్,రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులుపంతం నానాజీ పేరు ప్రకటించారు. దీంతో ఇప్పటివరకు ఈసీటుపై ఆశపెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే పిల్లి ఆనంతలక్ష్మి సత్తిబాబు దంపతులు నిరాశకు గురయ్యారు. వారు మాత్రం ఎలాంటి తొందరపాటు ప్రకటన చేయలేదు. అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాము అన్నారు. అయితే టికెట్ ప్రకటించిన నాటి నుంచి కేడర్ మాత్రం తీవ్ర అసంతృప్తి, ఆగ్రహంతో ఉన్నారు. వారు రాజీనామా చేయాలంటూ ఒత్తిడి కూడా తెస్తున్నారు. ఇదిలా ఉంటే సోమవారం పిల్లి నివాసం వద్ద హై డ్రామా చోటుచేసుకుంది. పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్లెక్సీలు చింపేసారు. ఓ కార్యకర్త ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమ నివాసంలో ఉన్న పిల్లి దంపతులు ఈ విషయం తెలియగానే పరుగుపరుగున అక్కడికి వచ్చి అతనిపై నీరు పోసారు. ఎలాంటి ఉపద్రవం జరగకుండా పైపుతో నీరు పోసి ప్రమాదం లేకుండాచేసారు. కార్యకర్తలు నేరుగా మీరు రాజీనామా చేస్తారా లేదా అంటూవారిని డిమాండ్ చేశారు.

వారు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నా కార్యకర్తలు వినలేదు. ఎట్టకేలకు పిల్లి సత్తిబాబు మీరు వినకపోతే నామీద గౌరవం లేనట్టే అంటూ హెచ్చరించడంతో వారు వెనక్కి తగ్గారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్తిబాబు దంపతులు మాట్లాడారు. అధిష్టానం హఠాత్తుగా నిర్ణయం ప్రకటించిన మాట వాస్తవమే. ఎప్పటినుంచో టిక్కెట్‌పై మీరు అసలు పెట్టుకున్నారు, మా కోసం పని చేసారు. మేము కూడా మీకోసం పనిచేస్తాం. దయచేసి కొద్ది రోజులు వేచి ఉండండి. పార్టీ అధినేత చంద్రబాబును కలుద్దాం. ఆయనతో మాట్లాడిన తర్వాత మీ అందరితో సమావేశం పెడతాను. మీ అభీష్టం మేరకు నడుచుకుంటాను. ఎవరూ ఆవేశకావేశాలకు గురికావద్దు. ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులకు దారి తీయొద్దు అంటూ సూచించారు. స్వతంత్రంగా పోటీ చేయాలంటూ పలువురు డిమాండ్ చేశారు. తొందరపాటు వద్దు. అధిష్టానం నిర్ణయాన్ని బట్టి ముందుకు వెళదాం. మాకు పదవులు అడగడం లేదు, ఎమ్మెల్యే సీటు, ఎమ్మెల్సీ హామీను అడగడం లేదు. పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలకు న్యాయం జరగాలన్నదే మా వాదన. కూడా మీరు నా కోసం పోరాటం చేస్తున్నారు. మేము మీకోసం అధిష్టానంతో మాట్లాడతాం అంటూ చెప్పారు.ఇక జగ్గంపేట రాజకీయం హైపీక్‌కు చేరింది. తనను కాదని కనీసం తనను సంప్రదించకుండా తెలుగుదేశం పార్టీకి టికెట్ కేటాయించారని నిరసన వ్యక్తం చేస్తూ జగ్గంపేట జనసేన ఇంచార్జ్ పాతంశెట్టి సూర్యచంద్ర ఆత్మహత్య చేసుకుంటానని ప్రకటించారు. రెండురోజులుగా ఆయన ఓఆలయంలోఆమరణనిరాహార దీక్ష చేపట్టారు.పోలీసులుఅక్కడేఉన్నారు.ఇదికూడాఉద్రిక్తకు దారితీసింది. ఇక మరొకటి పెద్దాపురం. పొత్తులు పొడవక ముందే చంద్రబాబు పెద్దాపురం టికెట్ రాజప్పకి ఇస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. అనంతరం రెండు పార్టీలపొత్తులు వచ్చాయి. ఈ నేపద్యంలో ముందుగా ప్రకటించినట్లుగానే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి రాజప్ప పేరు ప్రకటించారు. ఇక్కడి జనసేన ఇంచార్జి తుమ్మల బాబు సీరియస్ అయ్యారు. రాజప్పపై ఆరోపణలు చేశారు. జనసేనపై కూడా విమర్శలు చేశారు. ఆయన అనుచరులైతే తీవ్రవిమర్శలు చేస్తున్నారు.దీంతో నాలుగు నియోజకవర్గాల్లో కూడా పార్టీల పొత్తులు ఎలా ఉంటాయి అన్నది సందేహంగా మారింది.

గొల్లప్రోలులో భారీ అన్న సమారాధన

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు రైల్వేస్టేషన్ సమీపంలో కొలువైయున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి 61వ దివ్య కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మొగలి అయ్యారావు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఆలయపండితులుకళ్యాణ వెంకటేశ్వం ్‌స్వామికి తెల్లవారుజాము 5 గంటల నుండి విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదం, ఆశీర్వచనాలు కల్పించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పేకేటి నాగేశ్వరరావు, వైయస్సార్ పార్టీ నాయకుడు, గొల్లప్రోలు విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడు జ్యోతుల బీముడు, గలిపిల్లి చిన్న బాబి, గల్లిపల్లి చిన్న కొండ, పెద్ద కొండ, యావన సూర్యనారాయణ, రాజుల సూరిబాబు, గాజుల నూకరాజు, గాజుల రాముడు, సూనెడ్డి సత్తిబాబు, సూనెడ్డి నూకరాజు, కొసిరెడ్డి అబ్బాయి, వైఎస్ఆర్ పార్టీ నాయకుడు వేగిశెట్టి సూరిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏలూరులో రాజనాథ్ సింగ్ మీటింగ్‌కు కాకినాడ జిల్లా నుంచి మూడు వేల మంది కార్యకర్తలు - చిలుకూరి

కాకినాడ, మేజర్ న్యూస్ : ఈనెల 27వ తేదీన ఏలూరులో జరగనున్న ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఐదు పార్లమెంటు నియోజకవర్గాల బూత్ అధ్యక్ష కార్యదర్శులు బిఎల్వోల సమావేశానికి భారత రక్షణశాఖ మంత్రి రాజనాథ్ సింగ్ హాజరు కానున్న నేపథ్యంలో కాకినాడ జిల్లా నుంచి 3000 మంది కార్యకర్తలు హాజరు కానున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చిలుకూరు రామ్‌కుమార్ మరియు కాకినాడ జిల్లా ఇన్చార్జి రావూరి సుధలు ప్రకటించారు. సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏర్పాటు చేసిన పత్రిక ప్రతినిధుల సమావేశంలో చిలుకూరు రామ్‌కుమార్, రావూరి సుధ మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ తప్పిదాలను ఎండగడుతూ ఈనెల 21వ తేదీ నుంచి 29 వరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర విభాగం పిలుపుమేరకు జిల్లాలో పార్టీ నాయకత్వం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని, పార్టీ నాయకులు జిల్లాలో ప్రతి గ్రామంలోనూ నగరంలో ప్రతి డివిజన్‌లోనూ రథం ద్వారా పర్యటిస్తూ వైయస్సార్ పార్టీ ప్రభుత్వ తప్పిదాలను ఎండగడుతున్నారని చిలుకూరి, రావూరి తెలియజేశారు. సుమారు 40 నుంచి 45 రోజులు కాలంలో పార్లమెంటుకు శాసనసభకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బూత్ స్థాయి కార్యకర్తలను సమయుక్తపరిచే లక్ష్యంతో భారత రక్షణశాఖ మంత్రి ఏలూరు పర్యటిస్తున్నారని బిజెపి నేతలు తెలియజేశారు. కాకినాడ నగరంలో ఇప్పటికే 23 డివిజన్లను బిజెపి ప్రజా పోరుయాత్ర రథం పర్యటించిందని, సుమారు 55 నుంచి 60 స్ట్రీట్ కార్నర్ మీటింగులలో బిజెపి నేతలు ప్రసంగించారని, అదేవిధంగా జిల్లాలో అనేక గ్రామాల్లో ఈ యాత్ర కొనసాగుతోందని, రాజనాథ్ సింగ్ పర్యటన అనంతరం జిల్లాలో ఈ యాత్రను తిరిగి పునరుద్ధరిస్తామని వారు ప్రకటించారు. జిల్లాలో ప్రజాపోరు యాత్రకు చక్కని స్పందన లభిస్తుందని, అవసరమనుకుంటే ఈ కార్యక్రమాన్ని మరో రెండు రోజులు పొడిగిస్తామని బిజెపి నేతలు తెలియజేశారు. బూత్ స్థాయి అధ్యక్ష, కార్యదర్శులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, బిఎల్వోలు రాజనాథ్ సింగ్ మీటింగ్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని చిలుకూరి, రావూరి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాకినాడ పార్లమెంటు కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు, కాకినాడ నగర కన్వీనర్ గట్టి సత్యనారాయణ, మీడియా ప్యానలిస్టు దువ్వూరి సుబ్రహ్మణ్యం కూడా పాల్గొన్నారు.

భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సతీష్ కుమార్ నాయక్

ఎటపాక, మేజర్ న్యూస్ : భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మూడే సతీష్ కుమార్‌ని నియమిస్తూ ఆదివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ కృష్ణ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మూడే సతీష్ కుమార్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి తనను నియమించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి, భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణకి, తనకు అండగా నిలబడి సహకరించిన భారతీయ జనతా పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావుకి, భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు గెమిలి కొండ బాబుకి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకి మరియు తన నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు.

ఐటీడీఏ గ్రీవెన్స్‌లో 40 వినతులు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ఐటీడీఏ సమావేశం హాలులో సోమవారం వివిధ శాఖల అధికారులతో స్పందన కార్యక్రమాన్ని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే, ఏపీవో జనరల్ సి.హెచ్. శ్రీనివాసరావు నిర్వహించి, ప్రజలు నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ వివిధ సమస్యలపై ఈ వారం 40 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని దారగడ్డ, గుర్తేడు, పాతకోట పంచాయితీలు పరిధిలోని గిరిజనులకు ఒక్కొక్క పంచాయతీకి 20 మినీ రైస్ మిల్లులు మంజూరు చేయాలని దారగడ్డ గ్రామానికి చెందిన అక్కపల్లి కోటేంద్రం వినతి పత్రాన్ని సమర్పించారు. గంగవరం మండలం ఉమ్మెత్త గ్రామంలో సుమారు 20 మంది గిరిజనులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని మడికి గంగన్న దొర, మడికి శివకృష్ణ వినతి పత్రాన్ని సమర్పించారు. గంగవరం మండలం పిడత మామిడి గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేయాలని పిడత మామిడి సర్పంచ్ నేసం మరిడమ్మ, యెజ్జు వెంకటేశ్వరరావు, కె. బాలకృష్ణ దరఖాస్తు సమర్పించారు. రాజవొమ్మంగి మండలం దోనెలపాలెం గ్రామానికి చెందిన సుంకర దుర్గా భవానీ రేషన్ కార్డు మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం ఫోక్సుపేట గ్రామంలోని సుమారు 18 ఎకరాల భూసమస్య పరిష్కరించాలని పరదా సాయి ప్రసాద్, పొడియం రాజన్న దొర, కారం తమన్న దొర దరఖాస్తు సమర్పించారు. వచ్చే నెల 8వ తేదీ నుండి ప్రారంభం కానున్న రంపచోడవరం మండలం రంప గ్రామంలోని భ్రమరాంబికా మల్లికార్జున స్వామి శివరాత్రి ఉత్సవాలు మూడు రోజులు అందరు కలిసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్వహించుకుంటామని రంప గ్రామానికి చెందిన గిరిజనులు ప్రాజెక్ట్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వారంలోగా ఎమ్మెల్యే ద్వారంపూడి క్షమాపణ చెప్పాలి

- లేనిచో ప్రత్యక్ష కార్యాచరణ - మత్స్యకార నేతల అల్టిమేటం

కాకినాడ,మేజర్‌న్యూస్: కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మత్స్యకారులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై వారంలోగా క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామంటూ మత్స్యకారులు అల్టిమేటంజారీచేశారు.మత్స్యకారులను దోపిడీదారులంటూ చేసిన వ్యాఖ్యలను ద్వారంపూడి నేటివరకు వాటిని వెనక్కి తీసుకోకపోగా ఇంకా అహంకారంతోనే విర్రవీగుతున్నాడని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కాకినాడలోని బాలాజీ చెరువు సెంటర్లో ఉన్న కాస్మోపాలిటన్ క్లబ్‌లో ఏపీ ఫిషర్‌మెన్ జేఏసీ, ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులసంఘ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రాష్ట్ర నలుమూలలకు చెందిన మత్స్యకార నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, పుదుచ్చేరి నేత మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కాకినాడ మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు)పై వ్యక్తిగతంగా మాట్లాడుతూ అనంతరం మత్స్యకార జాతిని కించపరిచేలావ్యాఖ్యలుచేశారన్నారు.అప్పటినుంచి మత్స్యకారులు పలువిధాలుగా ఆవేదనలు వ్యక్తం చేసినా ద్వారంపూడి వైఖరిలో మార్పు రాలేదన్నారు. ద్వారంపూడి వ్యాఖ్యలు చేసి పదిరోజులైనా ఇప్పటివరకు మత్స్యకార జాతికి క్షమాపణ చెప్పకపోవడం పట్ల ఆయన అహంకార వైఖరి అర్థమవుతోందన్నారు. వనమాడిని వ్యక్తిగతంగా విమర్శిస్తే తాము పట్టించుకోమని మత్స్యకార జాతిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం వల్ల దేశ విదేశాల్లో ఉన్న మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. మరో వారం రోజులలోగా మత్స్యకార జాతికి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో కార్యాచరణ రూపొందిస్తామంటూ మల్లాడి చెప్పారు. ఎంఎస్ఎన్ విద్యాసంస్థలు, అంతర్వేది దేవస్థానాలు వంటివి నిలిపిన దాతలు నాయకర్, కృష్ణమలు మత్స్యకారులలో ఉన్నారన్నారు. ఇంకా రాష్ట్ర నాయకులు సైకం రాజశేఖర్, బర్రి ప్రసాద్ లు మాట్లాడుతూ ద్వారంపూడి అహంకారానికి అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. ద్వారంపూడి నాలుగు నెలల క్రితం తన గొయ్యి గడ్డపారతో తవ్వుకున్నాడని ఇప్పుడు పూర్తిగా గొయ్యలోకి దిగిపోయాడని ఎద్దేవా చేశారు. ఆయన ఓట్ల ప్రచార నిమిత్తం మత్స్యకార ప్రాంతాల్లోకి వచ్చినప్పుడు మత్స్యకారులు ఇంటి తలుపులు వేసుకొని నిరసనలు తెలపాలని సూచించారు. గతంలో ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్‌ను కూడా అవమానపరిచిన నీచచరిత్రఅతనికిఉందనివారు దుయ్యబట్టారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బలసాలి ఇందిర, మత్స్యకార నాయకులు మల్లాడి రాజు, తుమ్మల సునీత, తుమ్మల రమేష్, కోలా ప్రసాద్‌వర్మ,విశ్వనాధపల్లి సత్యనారాయణరాజు, బొడ్డు సత్యనారాయణ, పినపోతు తాతారావు, గంటా వెంకటలక్ష్మి, మల్లాడి రాజేంద్రప్రసాద్, కర్రి చిట్టిబాబు, బడే కృష్ణ, బాలిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన హాస్టల్ భవనాన్ని వెంటనే నిర్మించాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా కేంద్రం కాకినాడ జగన్నాథపుర్‌లో ఉన్నటువంటి వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల కళాశాల హాస్టల్ కు నూతన భవనం నిర్మించాలని కోరుతూ కలెక్టరేట్‌లో ఎస్ఎఫ్ఐ బృందం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎమ్.గంగా సూరిబాబు, కాకినాడ నగర అధ్యక్షులు సంజయ్ సంయుక్తంగా మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి భవన్ శిధిలావస్థకు చేరుకుందని, ఈ భవనంలో సుమారు 100 కి పైగా విద్యార్థినులు ఉంటున్నారని, ఈ హాస్టల్ శిధిలావస్థకు చేరడంతో వర్షాలు వచ్చిన్నపుడు హాస్టల్ యొక్క స్లాబ్ నుంచి వర్షపు నీరు నేరుగా గదుల్లోకి చేరుతుందని, దీంతో విద్యార్థినులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే అనేకసార్లు అధికారులకు తెలియజేసినా కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్తూనే మరో పక్కనే సంక్షేమ హాస్టళ్ళు గాలికి వదిలేస్తుందని అన్నారు. విద్యార్థులకు భవనం శిధిలావస్థకు చేరడంవల్ల జరగకూడనిది ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగారు. జరిగిన తర్వాత అధికారులు హడావిడి చేయడం కాకుండా ముందుగానే అధికారులు కళ్ళు తెరిచి భవనాన్ని కూల్చివేసి నూతన భవన నిర్మించాలి అని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) గా డిమాండ్ చేశారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.5 లక్షలు విరాళం

అత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం వద్ద నిర్మిస్తున్న అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం విజయవాడ పట్టణం ప్రసాదంపాడుకు చెందిన గంధం రాజేష్ కుమార్, దుర్గాదేవి దంపతులు రూ.5 లక్షలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

ఉప్పాడ కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ సతీష్ కుమార్

కాకినాడ, మేజర్ న్యూస్ : సోమవారం సాయంత్రం ఉప్పాడ కొత్తపల్లి పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఎన్.సతీష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీచేసారు. పోలీసు స్టేషన్ దైనందిన కార్యకలాపాలను పోలీసు స్టేషన్ సిబ్బందితో మాట్లాడి, స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా వుంచుతూ, ఫిర్యాదుదారుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేలా సిబ్బంది పనితీరు వుండాలని సూచించారు. సిబ్బంది సంక్షేమం అడిగి వారి శాఖాపరమైన, వ్యక్తిగత సమస్యల విషయంలో తనను నేరుగా కలిసి తెలియజేయవలసిందిగా సూచించారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల విధులకు సన్నద్ధంగా వుండి మండలంలో ప్రశాంత వాతావరణంలో ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేలా ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. ఉప్పాడ కొత్తపల్లి మండలంలో వున్న వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల వద్ద నిఘాను ముమ్మరం చేసి తప్పనిసరిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలోకి పరిసరాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల ప్రధాన గ్రామం ఉప్పాడ ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేలా పోలీసు సిబ్బంది పనిచేయాలని, నిరంతరం ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సిబ్బందిని నియమించాలని సూచించారు.

గంజాయి కేసును చేదించిన పోలీసులు

– నలుగురు వ్యక్తుల అరెస్టు

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండలం మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐఎన్‌టియుసి 327 యూనియన్ ఆఫీసులో దొరికిన 5.3 కేజీల గంజాయి కేసును పోలీసులు చేదించారు. ఈ మేరకు మోతుగూడెం పోలీస్ స్టేషన్లో సీఐ గజేంద్ర కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్వ విషయాలు వివరించారు. ఈ నెల 23 తేదీ ఉదయం న 1104 యూనియన్ కు చెందిన సూరినీడు నాయుడు మోతుగుడెం ఎస్సై ని కలిసి 327 యూనియన్ ఆఫీసులో గంజాయి ఉన్నదని సమాచారం ఇవ్వడంతో మోతుగూడెం ఎస్ఐ 327 యూనియన్ ఆఫీసును చెక్ చేసి 5.3 కేజీలు గంజాయిని పట్టుకున్నారని తెలిపారు. ఈ విషయంపై 23వ తేదీన క్రైమ్ నెంబర్ 15/2024 యు/యస్ 8 (సి) ఆర్/డబ్ల్యూ20 (బి) (ఐఐ) (బి) ఆఫ్ ఎన్డిపీఎఎస్ యాక్ట్ కేసు నమోదు చేయగా సీఐ దర్యాప్తును ప్రారంభించారని తెలిపారు. ఈ దర్యాప్తులో భాగంగా చింతూరు సీఐ పలు విషయాలను వెలికితీశారు. 1104 యూనియన్ కి చెందిన సూరినీడు నాయుడుకు 327 యూనియన్‌కు చెందిన రీజనల్ సెక్రటరీ అయిన పి.ఆనందబాబుతో పలు విషయములలో వివాదాలు ఉన్నాయి. సురినిడు నాయుడును 2020లో ఒక ఎస్టీ ఎస్సీ కేసులో

ఆనంద్ మరియు వారి యూనియన్ వ్యక్తులు ఇరికించారని, 2019-2020 మధ్య సూరినిడు నాయుడు విద్యా అర్హతలు మీద డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ వేయించి 3 ఇంక్రిమెంట్స్ పోయేట్టు చేశారని తెలిపారు. అలాగే ఆరు నెలల క్రితం సురినిడి నాయుడును మోతుగూడెం నుండి ఫోర్ బే డివిజన్‌కి ట్రాన్స్‌ఫర్ చేపించడంలో కూడా ఆనంద్, అతని అనుచరులు పాత్ర ఉందని అనుమానంతో సూరినిడు నాయుడు 327 యూనియన్ వ్యక్తుల మీద ద్వేషం పెంచుకున్నాడు. అలాగే 1104 యూనియన్ కి చెందిన బండారు రాజేష్ గతంలో 327 యూనియన్ లో ఉండేటప్పుడు రీజనల్ సెక్రటరీ పదవి నుండి ఆనంద్, అతని అనుచరులు వలనే తొలగింపబడ్డారని వారి మీద ద్వేషం పెంచుకున్నారు. 327 యూనియన్ కి చెందిన కాళ్ల రామకృష్ణకి కూడా వారి యూనియన్ కి చెందిన వ్యక్తులయిన ఆనంద్, అతని అనుచరుల మీద పలు విషయాలలో అభిప్రాయభేదాలు ఉన్నాయనీ అన్నారు.

ఈ విషయాలు వల్ల సూరినీడు నాయుడు, బండారు రాజేష్, రామకృష్ణ లు ఆనంద్, అతని అనుచరుల మీద పగ తీర్చుకోవాలని నిర్ణయించుకుని 327 యూనియన్ ఆఫీస్‌లో గంజాయి పెట్టి సదరు సమాచారం పోలీసులకు ఇచ్చి వారిని పోలీసు కేసులో ఇరికించాలని పన్నాగం పన్నారని, ఈ క్రమంలో ఈ నెల 11వ తేదీన కాళ్ళ రామకృష్ణ 327 యూనియన్ ఆఫీస్ తాళాలు పి.శ్రీను దగ్గర తీసుకొని బండారు రాజేష్‌కి ఇచ్చాడని, బండారు రాజేష్ ఆ తాళాలను సూరినీడు నాయుడు కు ఇచ్చాడని, నాయుడు పోల్లురు కు చెందిన రవి దగ్గర సుమారు 5 కేజీల గంజాయిని నాలుగు వేల రూపాయలకు కొని ఆ గంజాయిని 327 యూనియన్ ఆఫీసులో పెట్టి సదరు సమాచారంను పోలీసులకు 23వ తేదీ ఉదయమున సమాచారం ఇచ్చాడని, ఆ తరువాత పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా కుట్రను చేదించి కారకులైన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినారని తెలిపారు. ఈ సమావేశంలో సిఐ గజేంద్ర కుమార్, మోతుగూడెం ఎస్ఐ గోపాల్‌రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి పూర్తి అవగాహన కలిగి వుండాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : ఎన్నికలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి పూర్తిగా తెలుసుకుని ఎన్నికల విధులు నిర్వహణలో సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం లోని విధాన గౌతమి సమావేశ మందిరంలో 2024 అసెంబ్లీ, పార్లమెంట్ సాధారణ ఎన్నికలలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలుపై ఎమ్‌సిసి, వ్యయం పరిశీలకులు, వివిఎస్‌టి, వివిటి, ఎఫ్‌ఎస్‌టి, ఎస్‌ఎస్‌టి టిములకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఎన్నికలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు లో ఎమ్‌సిసి, వ్యయ పరిశీలకులు, వివిఎస్‌టి, వివిటి, ఎఫ్‌ఎస్‌టి, ఎస్‌ఎస్‌టి ల పాత్ర చాలా ముఖ్యం అని అన్నారు. ఈ టీములు ఎన్నికల కోడ్ ఆఫ్ కాండక్ట్ ను నిష్పక్షపాతంగా అమలు చేయాలని సూచించారు. ఏ పరిస్థితుల్లో ఏ విధంగా చర్యలు తీసుకోవాలో ఈసీఐ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్‌లో తెలియజేయడం జరిగిందని, ప్రతి దానిని మీరు నిష్పక్షపాతంగా అమలు చేయవలసి ఉందని కలెక్టర్ అన్నారు. ఎమ్‌సిసి అమలుపై ప్రతిరోజు నివేదికలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సి-విజిల్ యాప్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చునని పిర్యాదు వచ్చిన 24 గంటల లోపల ఆర్వో ఆ పిర్యాదులకు నివేదికలు ఈ సీ ఐ కి అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొన్ని టీములు ఈ ఎస్ఎంఎస్ ద్వారా మాత్రమే రిపోర్టులు, నివేదికలు పంపించాలని సూచించారు. గతంలో రిపోర్టులు మాన్యువల్‌గా పంపించేవారని ప్రస్తుతం మాన్యువల్‌గా ఆదేశాలు ఇవ్వడం గానీ రిపోర్టులు పంపించడం గాని అన్ని ఈఎస్ఎంఎస్ ద్వారానే జరుగుతాయని, ఈఎస్ఎంఎస్ నిర్వహణ ప్రతి ఒక్కరూ సక్రమంగా నిర్వహించడం నేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఎన్నికల అధికారికి ఈఎస్ఎంఎస్ నిర్వహణకు ఒక లాగిన్ ఇవ్వడం జరుగుతుందని, ఆ లాగిన్ ద్వారానే ఆదేశాలు వస్తాయని నివేదికలు కూడా పంపించవలసి ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈఎస్ఎంఎస్ మొబైల్ యాప్ అని గూగుల్ ప్లే స్టోర్ ద్వారా దీనిని డౌన్లోడ్ చేసుకుని అధికారి హోదా, మొబైల్ నెంబర్ తదితర వివరాలను నమోదు చేసి లాగిన్‌ను ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎంసిసి నోడల్ అధికారి, డిపీఓ భారతి సౌజన్య, ఐటీ నోడల్ అధికారులు యన్ఐసిడిఐఓ సుబ్బారావు, ట్రైనింగ్ నోడల్ అధికారి, కాకినాడ డీఎల్‌డివో నారాయణమూర్తి , పెద్దాపురం డిఎల్‌డిఓ ప్రసాదరావు, ఎంసిసి టిమ్ సభ్యులు, ఎన్నికల వ్యయం పరిశీలకులు, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులు బాధ్యతగా పనిచేయండి

– డిఎల్‌డిఓ

అల్లవరం, మేజర్ న్యూస్ : స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఇటీవల అమలాపురం డివిజనల్ డెవలప్మెంట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్‌టివి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిఎల్‌డిఓ రాజేశ్వరరావు మాట్లాడుతూ కుల సర్వే, ఆరోగ్యశ్రీ కార్డ్స్ పంపిణీలో ఉమ్మడి జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంచడానికి కృషి చేసిన ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్‌ను అభినందించారు. కుల సర్వే రీ వెరిఫికేషన్ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యదర్శులు బాధ్యతగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అల్లవరం మండలం ను ఎంపిడిఓ సారథ్యంలో మరింత అభివద్ధి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిపి యిళ్ళ శేషగిరిరావు, ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

విజయవంతమైన 'అప్పా' 3వ రాష్ట్ర మహాసభ

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ (అప్పా) 3వ రాష్ట్ర మహాసభ పిల్లా మరియమ్మ ప్రాంగణం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభ ప్రారంభానికి ముందు బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చిత్రపటాలకు పూలమాలలు వేసి మహాసభను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నూతన విద్యా విధానాన్ని నిలుపుదల చేయాలని, ప్రతి విద్యార్థికి సంపూర్ణ విద్య అందే విధంగా విద్యా విధానాన్ని తీర్చిదిద్దాలని, విద్య- వైద్య రంగాలు పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా విద్యార్థులకు అన్ని వసతులు పూర్తి స్థాయిలో కల్పించి విద్యను సంపూర్ణంగా ఉచితంగా అందించటంతో పాటు సన్న బియ్యంతో ఆహారం, కాస్మెటిక్స్ అందించాలని, కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఓ.పి.ఎస్ ను అమలు చేయాలని, ప్రతి సంవత్సరం డి.ఎస్.సి ద్వారా శాశ్వత ఉపాధ్యాయులను ప్రతి స్కూల్లోనూ నియమించాలని, రాష్ట్రంలో ప్రతి జిల్లాకు డిగ్రీ కాలేజీ నుండి ఐఎఎస్, ఐపిఎస్ కోచింగ్ సెంటర్లు వరకు పూర్తిస్థాయిలో ఎడ్యుకేషన్ అకాడమీలు ఏర్పాటు చేయాలని ఈ మహాసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. అనంతరం డాక్టర్ పిల్లా చంద్రం నూతన అధ్యక్షునిగా 41 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలోఈ మహాసభకు ముఖ్య అతిథులుగా , మాజీ శాసన మండలి సభ్యురాలు శ్రీమతి అంగులూరి లక్ష్మి శివకుమారి, పి.వి రావు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్, దళిత సత్తా అధ్యక్షులు బచ్చల కామేశ్వరావు, ఆంధ్ర మాల మహానాడు అధ్యక్షులు యస్.కొండబాబు, భీమ్ ఆర్మీ అధ్యక్షులు పిల్లి శివకుమార్, గిరిజన హక్కుల సాధన సంఘం కన్వీనర్ బి. విప్లవ కుమార్, కే.వి.పి.యస్ జిల్లా నాయకులు కే.సింహాచలం, సి.పి.ఐ (యమ్.యల్) న్యూడెమోక్రసీ నాయకులు గుబ్బల ఆదినారాయణ, ఎ.ఐ.సి.సి.టి.యు రాష్ట్ర కార్యదర్శి గొడుగు సత్యనారాయణ, కనకరాజు, తణుకుల యోహాన్ తదితరులు పాల్గొన్నారు

ఏజెన్సీ ప్రాంతాల్లో అధ్వాన్నంగా గిరిజన విద్య

– గిరిజన గ్రామాల్లో పూరిపాకల్లో ప్రభుత్వ బడులు

– కానరాని 'నాడు-నేడు' అభివృద్ధి పనులు – నిర్వహణకు చందాలు వేసుకుంటున్న గిరిజనులు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాల్లో గిరిజన విద్యాలయాల్లో కనీసం వసతులు కానరావడం లేదు. కొన్ని గిరిజన గ్రామాల్లో ఇంకా పూరిపాకల్లోనే అరకొర వసతులతో పాఠశాలల నిర్వహణ ఇబ్బందికరంగా సాగుతుండటంపై గిరిజన ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని చోట్ల గ్రామస్తులు చందాలు వసూలు చేసి పాఠశాలలు బాగు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. నాలుగు సంవత్సరాల క్రితం అట్టహాసంగా ప్రభుత్వం ప్రారంభించిన 'నాడు-నేడు' కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల భవనాలు చాలా గ్రామాల్లో పూర్తికాకుండానే నిధులు దుర్వినియోగం జరిగినట్టు ఆరోపణలు వస్తున్నాయి. కాగా కొన్ని గిరిజన గ్రామాల్లో అసలు నాడు-నేడు పనులు చేపట్టకపోవడంతో పాఠశాల భవనాలు లేక గిరిజన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం సర్వశిక్ష అభియాన్ ద్వారా నిధులు ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం 'నాడు నేడు' అని ఉన్న పాఠశాలలకు రంగులు మాత్రమే వేస్తుందని, కనీసం భవన వసతి లేని పాఠశాలలకు పాఠశాలలు నిర్మించకపోవడం చాలా దారుణమైన విషయమని రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు ఆరోపణలు చేశారు. వై.రామవరం మండలం గుర్తేడు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని గంధనూరు, బురదకోట గ్రామాలలో గిరిజన ప్రాథమిక పాఠశాలకు భవనాలు లేక పూరిపాకల్లోనే పాఠశాలలు నడుపుతున్నారు. కాగా బురదకోట పాఠశాలను గ్రామస్తులే చందాలు వేసుకొని పాఠశాల పాకను ఏర్పాటు చేసుకున్నారు. గిరిజన విద్యార్థులు ప్రాథమిక పాఠశాల విద్యబోధనకు పాఠశాల భవనాలు కట్టించలేని స్థితిలో రాష్ట్రప్రభుత్వం, ఐటీడీఏ అధికారులు ఉన్నారా? అని బిజెపి నాయకులు ప్రశ్నించారు. గిరిజన విద్యార్థులు అంటే చిన్న చూపుగా వ్యవహరిస్తారని వారు విమర్శించారు. గిరిజన ప్రాంతాలలో పాఠశాల భవనాలు లేని చోట పాఠశాల భవనాలు నిర్మించాలని భారతీయ జనతా పార్టీ రంపచోడవరం అసెంబ్లీ కన్వీనర్ ఈకా బుల్లికొండలు దొర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి నాయకులు మారుమూల ప్రాంతాల్లో పర్యటించి గిరిజనుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చోళ్ళ బొజ్జి రెడ్డి, జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు కుండ్ల రామిరెడ్డి, రేవుల రామకృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో ఉద్యోగాలన్నీ ఆదివాసీ పట్టభద్రులతో భర్తీ చేయాలి

– ఐటీడీఏ ఎదుట ఆదివాసీ జేఏసీ ధర్నా

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాలన్నీ ఆదివాసీ పట్టభద్రులతోనే భర్తీ చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ఎదుట ఆదివాసి జేఏసీ, భారత్ ఆదివాసీ పార్టీ నాయకులు సోమవారం ధర్నా చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాలన్నీ ఆదివాసీ పట్టాభద్రులతోనే భర్తీ చేయాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెల్లం శేఖర్, వంతు బాలకృష్ణ డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెల్లం శేఖర్ మాట్లాడుతూ ఆదిమ తెగలకు షెడ్యూల్డ్ ప్రాంతంలో నూటికి నూరు శాతం ఉద్యోగాలన్నీ అర్హత కలిగిన ఆదివాసీ పట్టభద్రులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన జనరల్ డీఎస్సీ 2024లో ఉపాధ్యాయ ట్రైనింగ్ పొందిన ఆదివాసీ పట్టభద్రులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కాబట్టి దగా డిఎస్సీ వద్దు, ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేసారు. జనరల్ డీఎస్సీ 2024 లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అప్రెంటిస్ విధానం జీవో నెంబర్ 117 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ జేఏసీ జిల్లా నాయకులు వంతు బాలకృష్ణ మాట్లాడుతూ ఆదివాసీ నిరుద్యోగ పట్టభద్రులకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు షెడ్యూల్డ్ ప్రాంతంలో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాలు చట్టం చెయ్యాలని డిమాండ్ చేశారు. జనరల్ డీఎస్సీ 2024 లో సెలెక్ట్ అయిన గిరిజనేతర అభ్యర్థులకు షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉపాధ్యాయ నియమకాలు చేపట్టరాదని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జీవో నెంబర్ 3 పై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసి ఆదివాసీ నిరుద్యోగ ఉపాధ్యాయ పట్టభద్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఆదివాసీ శాసనసభ్యులకు, పార్లమెంట్ మెంబర్లకు ఆదివాసీలు పట్ల చిత్త శుద్ధి ఉంటే షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని టి.ఏ.సి ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం పంపించాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ ప్రాంతంలో 1/70 చట్టం పక్కాగా అమలు చేయాలని, షెడ్యూల్డ్ ప్రాంతంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగిందన్నారు. అనంతరం ఐటీడీఏ అధికారులకు వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై ఐటీడీఏ పీఓ సూరజ్ గనోరే స్పందిస్తూ విజయవాడ ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారిపై గంట సేపు ధర్నా చేయడం జరిగింది. ధర్నా జరుగుతున్న సమయంలో ఆదివాసీ జేఏసీ జిల్లా నాయకుడు వంతు బాలకృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకుని, తర్వాత విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీ పార్టీ, ఆదివాసీ జేఏసీ జిల్లా నాయకులు వంతు బాలకృష్ణ, గుమ్మడి లోవ ప్రసాద్, గంటిమల్ల శ్రీనివాసరావు, రవితేజ, బీరబోయిన రామకృష్ణ, కంగల రామకృష్ణ, కంగల అబ్బాయి దొర, ఈకా శ్రీను, వినీత, ఈకా రామకృష్ణ, కురసం వరలక్ష్మి, బొరగ ఎర్రమ్మ, శారపు నాగమణి, గోకిరి గంగరాజు, మద్దేటి అంజిరెడ్డి పాల్గొన్నారు.

"రైల్వే స్టేషన్" అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

అనపర్తి, మేజర్ న్యూస్ : అమృత భారత్ పథకంలో భాగంగా అనపర్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత భారత పథకంలో అనపర్తి రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.39.89 కోట్లు మంజూరు కావడం జరిగిందని, రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేటాయించిన వ్యయంతో అనపర్తి రైల్వే స్టేషన్ లో సర్వంగ సుందరంగా అన్ని సదుపాయాలతోనూ, అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, త్వరలోనే పనులు పూర్తి చేసి రైల్వే ప్రయాణికులకు మెరుగైన ఆధునిక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. పాత రైల్వే గేట్ స్థానంలో అండర్ గ్రౌండ్ (అండర్ పాస్) బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెట్టి త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రయాణికుల సౌకర్యార్థం అనపర్తి లో జన్మభూమి ఎక్స్ప్రెస్ కు హాల్ట్ ఇప్పించాలని రైల్వే అధికారులకు వినతి పత్రం అందజేసి ప్రయాణికుల సమస్యలు ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జెడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, సర్పంచ్ వారా కుమారి, బిజెపి నేతలు కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి, శివరామ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

36వ డివిజన్‌లో జనసేన 'మేము సిద్ధం' కార్యక్రమం

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో డివిజన్ అధ్యక్షుడు సుంకర సురేష్ మరియు డివిజన్ కార్యదర్శి సాధనాల గంగాధర్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక 36వ డివిజన్ బాలాజీ చెరువు, టీటీడీ కళ్యాణ మండపం ప్రాంతంలో గ్రీన్ టాక్స్ తో లారీ మరియు ఆటోలను చంపేస్తున్న జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జనసేనపార్టీ శ్రేణులు మాట్లాడుతూ చాలామంది పేదలు మోటారు ఫీల్డులో ఫీల్డులో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారనీ, ఇంకొంతమంది ప్రయివేటు ఫైనాన్స్ నుండీ అప్పులు తీసుకుని ఆటోలను, రవాణ వాహనాలను కొని తిప్పుతుంటారనీ ఇలాంటి బడుగు జీవులను స్వయం ఉపాధికి ప్రోత్సహించకుండా వారి నెత్తిన గ్రీన్ టాక్స్ అని చెప్పి వీరి రక్తాన్ని పీల్చే జలగలాగ పన్నులు వసూలు చేస్తున్న ఈ వై.సి.పి. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంకేపన్నులు పెంచడానికి సిద్ధం అంటున్నాడని ప్రశ్నించారు. పోనీ గ్రీన్ టాక్స్ అని వసూలు చేస్తున్న డబ్బుతో మొక్కలు నాటే చిత్తశుద్ధిలేని వీళ్ళు తిరిగి ముఖ్యమంత్రి పర్యటన పేరు చెప్పి చెట్లు నరికేస్తున్న ప్రభుత్వం ఇదన్నారు. ఇలాంటి వీళ్ళకు గ్రీన్ టాక్స్ పేరుతో పన్ను వసూలుకి నైతిక అర్హతలేదని దునుమాడారు. ఇంక కేవలం సుమారు నలభై రోజులు మాత్రమే వీరికి సమయం ఉందనీ ఆతరువాత ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు సిద్ధం అని ప్రజలు అంటున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో జనసేనపార్టీ తెలుగుదేశంల కూటమికి మద్దతు ఇవ్వమని స్థానిక ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిటీ ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ, చీకట్ల శ్రీనివాస్, నారాయణరావు, రాజేశ్వరి, పావని, తరుణ్, మావులూరి సురేష్, సతీష్ కుమార్, రాజేంద్ర ప్రసాద్, పాలిక శివ, సుంకర రామక్రిష్ణ, సత్తిబాబు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

KAKINADA MUNICIPAL CORPORATION
'e' PROCUREMENT NOTIFICATION
Roc. No. 33049/2024/E2, Dt : 24-02-2024

Tenders invited through ap e procurement platform for 49 works with an estimated contract value of Rs.4,31,70,079/- from the eligible contractors in the following manner.

Forty Eight Works for an amount of Rs.4,17,61,252/-
Last date and time for downloading bid documents : 06.03.2024 upto 02-00 PM
Last date and time for submission of bids : 06.03.2024 upto 02-30 PM

One Work for an amount of Rs.14,08,827/-
Last date and time for downloading bid documents : 12.03.2024 upto 02-00 PM
Last date and time for submission of bids : 12.03.2024 upto 02-30 PM

Tender Inviting Authority : **Commissioner, Municipal Corporation, Kakinada.**
Mail : Call Centre Phone : 0884-2357

అభాగ్యులకు జనసేన అండ

– ప్రమాదానికి గురైన కార్యకర్తకు నగదుసాయం అందించిన దొడ్డిగర్ల

గోపాలపురం, మేజర్ న్యూస్ : గోపాలపురం మండలం చిట్యాల గ్రామానికి చెందిన గంగులకుర్తి రమేష్‌బాబుని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు సోమవారం పరామర్శించారు. ఆ యువకుడు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారని పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న ఆయన అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పార్టీ తరపున 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందచేశారు. భవిష్యత్ లో కూడా అన్ని విధాలా అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. కష్టాల్లో ఉన్నవారికి తక్షణ సాయం జనసేన ధ్యేయం అని సువర్ణ రాజు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా జనసేన మండల అధ్యక్షులు పోల్నాటి రాజేంద్ర, ఉపాధ్యక్షులు పోసిన గణపతి, సూర్య భగవాన్,పగడాల మల్లిబాబు, వీరమళ్ళ శ్రీను, కృష్ణ బాబు, గంధ్రోతు ఉమ, ఫణింద్ర,పోల్నాటి నాని విత్తం అశోక్, ఇతర గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

అన్నవరప్పాడు వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో 16 నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 26వ తేదీ సోమవారం ఆలయ హుండీలు లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు పసలపూడి గ్రూప్ దేవాలయముల కార్యనిర్వాహణాధికారి పి మహేశ్వర రావు పర్యవేక్షణలో గ్రామస్తులు శ్రీవారి సేవకులచే లెక్కింపు జరపగా 28 రోజులకు గాను రూ 1,95,719 ఆదాయం లభించినది అని ఆలయ కార్య నిర్వహణ అధికారి మీసాల రాధాకృష్ణ తెలియజేశారు. ఈ లెక్కింపులో వెండి, బంగారము మరియు విదేశీ కరెన్సీ వచ్చి ఉండలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరప్పాడు గ్రామస్తులు భక్తులు ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



– టీఎం–142ఎం యుద్ధ విమానాన్ని కాకినాడ బీచ్ పార్క్ వద్ద ఏర్పాటు

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయడంతోపాటు భారత సాయుధ దళాల కార్యకలాపాలపై యువతలో స్ఫూర్తిని రగిలించే లక్ష్యంతో భారత నౌకాదళానికి చెందిన టీఎం–142ఎం యుద్ధ విమానాన్ని కాకినాడ బీచ్ పార్క్ వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగాగీత పేర్కొన్నారు. కాకినాడ అర్బన్ డెవలప్మెంటు అథారిటీ ఆధ్వర్యంలో రూ.5.89 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన టీఎం –142ఎం విమాన ప్రదర్శనశాల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ వంగా గీత, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య, కమాండెంట్ నేవీ చీఫ్ సుధీప్, కాకినాడ కమిషనర్ జే.వెంకటరావు, కూడ చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై విమాన ప్రదర్శనశాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఎంపీ వంగా గీతా ప్రసంగిస్తూ భారత రక్షణ రంగంలో నౌకాదళంలో సుదీర్ఘంగా 30 సంవత్సరాలపాటు సేవలు అందించిన

పర్యాటకంగా అభివృద్ధితోపాటు యువతకు స్ఫూర్తి

ఎయిర్ క్రాఫ్ట్ ను కాకినాడ బీచ్ పార్క్ లో ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామం అన్నారు. అత్యంత బరువు, వేగంగా ప్రయాణించే ఈ ఎయిర్ క్రాఫ్ట్ భారత రక్షణ రంగం నౌకాదళంలో విశేష సేవలు అందించిందన్నారు. భారత సాయుధ దళాల కార్యకలాపాలపై యువతలో స్ఫూర్తిని రగిలించే లక్ష్యంతో ఈ విమాన ప్రదర్శనశాల ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఎయిర్ క్రాఫ్ట్ ప్రాజెక్ట్ కాకినాడ బీచ్ పార్కులు ఏర్పాటుకు కృషి చేసిన డిఫెన్స్ మినిస్ట్రీ అధికారులకు, సహకరించిన కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎంపీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మాట్లాడుతూ కాలంగా కలలుగన్న ప్రాజెక్టు నేడు అందుబాటులోకి రావడంతో చాలా సంతోషంగా ఉందన్నారు. మన ప్రాంతంలో ఉన్న యువత నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ వంటి రంగాల్లో ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ ఎయిర్ క్రాఫ్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టీయు–142ఎం యుద్ధ విమానాన్ని నడిపిన ఆనాటి పైలెట్ కమాండల్ నావీ చీఫ్ సుదీప్ గారు ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు.

జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ 30 సంవత్సరాల పాటు భారత రక్షణ రంగంలో సుదీర్ఘంగా సేవలు అందించిన ఈ ఎయిర్ క్రాఫ్ట్ ను సందర్శించి పరిశీలించడం ద్వారా విద్యార్థులు, యువతలో మంచి స్ఫూర్తిని పొందవచ్చన్నారు. భవిష్యత్తులో యువత నేవీ, నౌకాదళ ఇతర మంచి రంగాల్లో రాణించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతగానో పురికల్పుతాదన్నారు. ఈ టీయు–142ఎం యుద్ధ విమానం భారత రక్షణ రంగంలో ఏయే యుద్ధాల్లో పాల్గొన్నది, వాటి వివరాలతో కూడిన చారిత్రక అంశాలతో కూడిన వివరాలు ఇక్కడ పర్యాటకులు తెలుసుకునేలా ప్రదర్శించాలని జేసీ అధికారులకు సూచించారు.కమాండెంట్ నేవీ చీఫ్ సుధీప్ మాట్లాడుతూ టీయూ–142ఎం యుద్ధం విమానాన్ని కాకినాడలో ఏర్పాటు చేయడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ ఎయిర్ క్రాఫ్ట్ ప్రోజెక్ట్ ఏర్పాటులో తనని భాగస్వామ్యం చేసిన కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ టీం అందరికీ ప్రత్యేకంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి మాట్లాడుతూ కాకినాడ బీచ్ పార్కులో కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మూడు సంవత్సరాలుగా సాగిన ఈ ప్రాజెక్టు పనులు పూర్తిచేసుకుని నేడు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. టీయు–142ఎం విమాన ప్రదర్శనశాల ఏర్పాటులో సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రతి ఒక్కరికి ఆమె ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో కూడ వీసీ, ఎండీ పీ.రామకృష్ణ, కాకినాడ రూరల్ జెడ్పీటీసీ సభ్యులు ఎన్.రామకృష్ణ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ జంగా గగారిన్, కాకినాడ పట్టణం, రూరల్ ఏఎంసీ చైర్మన్ల గీసాల శ్రీను, పశుపులేటి వెంకట లక్ష్మి, కూడ సెక్రెటరీ ఆర్.కాళిబాబు, సూర్యారావు పేట సర్పంచ్ సురాడ రాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కి, ఎస్పీకి ఫిర్యాదులు చేసినందుకు బెదిరింపు ఫోన్ కాల్స్

– పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం

– రాయుడు మోజేష్‌బాబు

కాకినాడ,మేజర్న్యూస్ : సోమవారం జగనన్నకు చెబుదాం స్పందన డిఆర్ఓ వారికి జిల్లాలో పలు సమస్యలపై ఫిర్యాదులు చేయడం జరిగిందని శెట్టిబలిజ ఐక్య రక్షణ చైతన్య శిక్షణ సేవా సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షులు రాయుడు మోజేష్‌బాబు తెలిపారు. కలెక్టర్, ఎస్పీ కి గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసి ఆర్టిఐ లు వేసామని బదిరెడ్డి ఏసుబాబు బుజ్జి తన సెల్ నెంబర్ 9676725559 తో ఫోన్ చేసి ఫిర్యాదులు వాపస్ తీసుకోవాలని బెదిరింపులకు దిగి గుండాగిరి చేస్తూ భయభ్రాంతులకు గురి చేసినందుకు ఈజీ పోలీస్ వాట్సప్ ఎస్పీ నెంబర్‌కి ఈ నెల 19న ఫిర్యాదు చేసినా, నేటికీ చర్యలు శూన్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాలుగా నేను పలు ఫిర్యాదులు చేసిన నాకు న్యాయం జరగటం లేదన్నారు.పలు ప్రాంతాల్లో భూమి కబ్జా అయ్యిందని, కబ్జాలకు పాల్పడుతున్నవారికి సెక్రెటరీ అమర్నాథ్ రెడ్డి, టిడిపి పార్టీ లోకల్ ఎమ్మెల్యే, గ్రామ సర్పంచ్ వత్తాసు పలుకుతున్నారన్నారు. గ్రామంలో పలుచోట్ల ప్లాన్ అప్రూవల్ లేని సేల్స్ బిల్డింగులు నాలుగు అంతస్తుల వరకు బిల్డింగులు కట్టడానికి సెక్రెటరీ చూసి చూడనట్టుగా వాళ్ళ దగ్గర ముడుపులు అందుకుంటూ వాళ్లకు వత్తాసు పలుకుతున్నారన్నారు. కలెక్టర్ కి ఎస్పీకి సామర్లకోట ఎండిఓ, ఎమ్మార్వో కి ఫిర్యాదులు చేసి ఆర్టిఐలు వేసామని ఈ నెల 17న పనసపాడు గ్రామానికి చెందిన అధికార పార్టీ గ్రామ అధ్యక్షుడు బదిరెడ్డి ఏసుబాబు (బుజ్జి) తనకు ఫోన్ చేసి చులకనగా మాట్లాడుతూ పనసపాడు పంచాయతీ సెక్రటరీ అమర్నాథ్ రెడ్డి దగ్గరికి వచ్చి నీవు చేసిన ఫిర్యాదులు సెటిల్మెంట్ చేసుకోవాలని లేకుంటే మీ అంతు చూస్తానని పలు రకాలుగా ఫోన్లో వేధింపులకు గురి చేశాడన్నారు. ఆర్టీఐ సభ్యులపై భౌతికదాడులు, అక్రమ తప్పుడు పోలీస్ కేసులు పెట్టించడం, నన్ను హతమార్చడానికి చూస్తున్న పంచాయతీ సెక్రెటరీ అమర్నాథ్ రెడ్డి, బదిరెడ్డి ఏసుబాబు తన అనుసరులు కార్యకర్తలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ జరిపించి మాకు మా కుటుంబసభ్యులకు నాకు ప్రాణ రక్షణ పోలీసులు కల్పించాలని, లేనిచో కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తామని రాయుడు మోజేష్‌బాబు హెచ్చరించారు.

లివర్ క్యాన్సర్‌కు గురైన వ్యక్తికి ఆర్థికసహాయం చేసిన గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : ఆపదలో వున్న నిరుపేదలకు ఆర్థికసహాయం చేసి ఆదుకునే గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ ఈ రోజు అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలంలో రెండు కార్యక్రమాలు చెయ్యడం జరిగింది. ములికిపల్లి గ్రామంలో లివర్ క్యాన్సర్ కు గురై వైద్యం చేయుంచుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుచున్న పితాని వెంకటేశ్వరరావు (చిన్న)కు 30వెలు రూపాయలు మరియు మొగలికుదురు గ్రామానికి చెందిన కడిమి మహేష్ పెయింటింగ్ పని చేస్తున్నావుపుడు పరంజి విరిగి క్రిందపడి పోవడంతో వెన్నుముక, కాళ్ళు విరిగిపోయి ఆపరేషన్ చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఇబ్బంది పడుతూ సహాయం కోరాగా వైద్యం నిమిత్తం 30వేలు రూపాయలు ఆర్థికసహాయం అందజేయడం జరిగింది. ఈ రెండు కార్యక్రమాలకు 60వేల రూపాయిల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వ డైరెక్టర్ పాటి శివకుమార్ గారి చేతులమీదుగా అందజేశామని అధ్యక్షులు కట్టా భాస్కర్ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ గుబ్బల శ్రీనివాస్, సభ్యులు బి.వెంకటరమణ, డి.శ్రీనుబాబు (పెద్దా),కె. రాము, కె. రాంబాబు, జి. మురళీ, రాజోలుతాలూకా శెట్టిబలిజ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు గుబ్బల బాబ్జి, గెద్దాడ సూర్యనారాయణ, బొక్క ఏడుకొండలు కూనవరం ఉపసర్పంచ్ చెల్లింగి శ్రీను, బీసీ నాయుకులు శివమణి, మొదలుగువారు పాల్గొన్నారు

స్ఫూర్తిదాయకంగా రుద్రయ్య చౌదరి వర్ధంతి

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : ప్రముఖవిద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశీలి డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి వర్ధంతి కార్యక్రమం సోమవారం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో స్ఫూర్తిదాయకంగా జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కె.అబ్రహం లింకన్ 'నేటి సమాజంలో సామాజిక శాస్త్ర అధ్యయనం –ఆవశ్యకత' అనే అంశంపై స్మారక ఉపన్యాసం చేసారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చెలికాని స్టాలిన్ మాట్లాడుతూ రుద్రయ్య చౌదరి గొప్ప దార్శనికుడు అని, సమాజ శ్రేయస్సుకు తన వంతు కృషి చేసిన మహనీయుడు అని పేర్కొన్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి.రావు మాట్లాడుతూ రుద్రయ్య చౌదరి విద్యార్థి లోకానికి దిక్సూచిగా నిలిచిన విద్యావేత్త అని, ఆయన భావాలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు రుద్రయ్య చౌదరితో తమకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ప్రొఫెసర్ డాక్టర్ కె.అబ్రహం లింకన్ చేతులమీదుగా ఇటీవల జెఈఈ మెయిన్స్ పోటీ పరీక్షలో మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ఫలితాలు, అలాగే మోడరన్ కాంపిటేటివ్ సెల్‌కి సంబందించిన వివరాలతో ప్రచురించిన బ్రోచర్‌ని ఆవిష్కరించారు. అనంతరం మోడరన్ మెరిట్ విద్యార్థులకు రుద్రయ్య చౌదరి ఎండోమెంట్ ట్రస్ట్ తరపున నగదు పురస్కారాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు గరికపాటి సూర్యనారాయణ, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్, రుద్రయ్య చౌదరి శిష్య బృందం, మోడరన్ విద్యాసంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై ఐదు రోజుల వర్క్‌షాప్

కాకినాడ, మేజర్న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగం మరియు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై 'అడ్వాన్స్‌డ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఈఎస్‌డిపి) అనే అంశంపై ఈనెల 26వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు ఐదు రోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహించనున్నారు.

జెఎన్‌టియుకె సెనేట్ హాలు నందు ది.26.02.2024 సోమవారం ఉదయం నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉపకులపతి ప్రొ. జి.వి.ఆర్.ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా రెక్టార్ ప్రొ. కె.వి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ. ఎల్.సుమలత, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్‌లు వేదికనలంకరించారు. వర్క్‌షాప్‌నకు సిఎస్ఈ విభాగాధిపతి మరియు వర్క్‌షాప్ కన్వీనర్ ప్రొ. ఓ.శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా వెబ్ డెవలప్‌మెంట్ సెల్ (డబ్ల్యుడిసి) స్పెషల్ ఆఫీసర్ ప్రొ. ఏ.ఎస్.ఎన్.చక్రవర్తి, సిఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎస్.సురేఖ లు కో–ఆర్డినేటర్‌లుగా వ్యవహరిస్తున్నారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ. జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగే సైబర్ సెక్యూరిటీ వర్క్‌షాప్‌లో నిపుణుల ద్వారా అందించబడే సెషన్‌లను ప్రతీఒక్కరు ఉపయోగించుకోవా లన్నారు. సైబర్ సెక్యూరిటీ పట్ల మరింత పట్టు సాధించి సమాజంలో ఉత్పన్నమయ్యే సైబర్ ప్రమాదాల నివారణకు తమ వంతు సహకారం అందించాలన్నారు. అదే విధంగా స్వయం ఉపాధి, స్టార్టప్ ప్రోగ్రామ్స్, కన్సల్టెన్సీ సేవలు అందించేందుకు ఈ వర్క్‌షాప్ దోహదపడుతుందన్నారు. పరిశోధక విద్యార్థులు, పిజి విద్యార్థులు ఆధునిక సాంకేతికతలపై పట్టు సాధించి వినూత్న ఆవిష్కరణలు, పరిశోధనలు చేపట్టేందుకు ఆసక్తి కనబర్చాలన్నారు.ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఈఆర్‌టి–ఇన్), సెంటర్ ఫన్ డెవలప్‌మెంట్ & అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)ల నుండి సైబర్ సెక్యూరిటీ నిపుణులు రీసోర్స్‌పర్సన్స్‌గా పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం జగన్ లక్ష్యం

– వాలంటీర్‌లకు వందనం కార్యక్రమానికి భారీగా తరలి రావాలని పిలుపు

– వై.సి.పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు

వి.ఆర్.పురం,మేజర్న్యూస్ : సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, లక్ష్యమని, రాష్ట్ర ప్రజలు కరెక్టుగానే ఉన్నారని ఎలాంటి కన్ఫ్యూజ్ లేకుండా వై.సి.పి గెలిచి మే నెలలో రెండవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతధ్యమని, రంపచోడ వరం నియోజ కవర్గంలో భారీ మెజారిటీతో విజయం సాధించి తీరుతామని, వై.సి.పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, చంచలనమైన వ్యాఖ్యలు చేశారు. సోమవారం వాలంట్రీలకు వందనం కార్యక్రమంపై ముక్యనాయకులతో సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఆశక్తికర వ్యాఖ్యలు చేశారు. విమర్శలు,ప్రతివిమర్శలు,మనకు ముఖ్యం కాదని,ప్రతీ కార్యకర్త,రాబోవురెండుమాసాలు గట్టిగా పనిచేయాలని,దిశానిర్దేశం చేశారు.రంపచోడవరం నియోజక వర్గంలో గెలుపు తధ్యమని,రికార్డ్ స్థాయిమెజారిటీ కోసం,కృషి చేయాలని కోరారు.

ఇంటిముందుకు ఉచిత బియ్యం,1 ఫస్టు తారీకున 6 గంటకే పెన్షన్,ఆసరా! ఈలాంటి అద్భుతమైన పథకాలకు ఎవరికి సాధ్యం,జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని,ఆయన అన్నారు. వై.సి.పి.కి పట్టం కట్టండి,ఏలాంటీ కన్ఫ్యూజ్ లేకుండా!యధావిధిగా సంక్షేమ పథకాలు జరుగుతాయని,ఆయన హామీ ఇచ్చారు.ప్రజలు కోరుకునే పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఎవ్వరూ ధైర్యాన్ని కోల్పోవద్దు,జగన్మోహన్ రెడ్డితోనే! పోలవరం నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని తన అభిప్రాయంవ్యక్తంచేశారు.

ఈప్రాంతం, ఆప్రాంతం,అనే తేడాలేకుండా!అన్నీ ప్రాంతాలను అభివృద్ధిచేసి, సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రస్ గా జగన్మోహన్ రెడ్డి,ప్రభుత్వం నిలిచిందని,ఆయన సంతోషంవ్యక్తం చేశారు.అన్యాయాలకు, అక్రమాలకు,అవకాశం లేకుండా!ఈఐదేళ్లు ప్రజాపాలన సాగిందని ఆయన అన్నారు.ఎస్.టి,ఎస్.సి,బి.సి, మైనారిటీలకు,చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని,ఆయన తెలిపారు.ఈఎన్నికల్లో గెలిచిఅభివృద్ధిపై దృష్టిసారించి, పని చేసేందుకు వై.సి.పి.పార్టీ సిద్ధంగాఉందని, గుర్తుచేశారు. కరోనావల్ల ఇబ్బందులు పడ్డామని,ఎంతో ధైర్యంగా "కరోనా" మహమ్మరిని ఎదుర్కొన్న ముఖ్యమంత్రి,ఈ సారి ఎన్నికల్లో గెలిచి గణనీయంగా అభివృద్ధి చేసేందుకు పోలవరం ,ప్రాజెక్టు నిర్వాసితులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చేందుకు కృషి చేస్తారని,ఆయనఅన్నారు.వాలంటీర్‌లకు "వందనం" కార్యక్రమంలో, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీగా కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

జెఎన్టీయుకెలో మెగా రక్తదాన శిబిరం

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో సోమవారం ఉదయం అలూమ్ని ఆడిటోరియం నందు జెఎన్‌టియుకె ఎన్ఎస్–ఎస్‌సెల్ మరియు కాకినాడలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రొ. జి.వి.ఆర్.ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా రెక్టార్ ప్రొ. కె.వి.రమణ, రిజిస్ట్రార్ ఎల్.సుమలత, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ వై.డి.రామారావులు పాల్గొనగా జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం అతిథులు జ్యోతిప్రజ్వలన గావించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు అత్యవసర పరిస్థితులలో అవసరమైనవారికి రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలవడం అభినందనీయమన్నారు. యుసిఇకె ఎన్ఎస్ఎస్ యూనిట్‌ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేయడం హర్షణీయమన్నారు. అనంతరం జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ. జి.వి.ఆర్.ప్రసాదరాజు, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డా. జి.శ్యామ్‌కుమార్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 18 అనుబంధ కళాశాలలకు చెందిన 452 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు రక్తదానం చేయగా వారికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తదాన సర్టిఫికెట్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, యుసిఇకె ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఎన్ఎస్–ఎస్ వాలంటీర్లు, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓంకారంతో పరిపూర్ణ ఆరోగ్యం

– యోగా గురువు తొగరు మూర్తి

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం పసలపూడి గ్రామంలో ఉన్న ప్రశాంతి వృద్ధాశ్రమంలో పట్టణ వాకర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు తొగరు మూర్తి మరియు మద్దిపూడి శ్రీనివాస్ కళ్యాణి దంపతుల ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం, మెడిటేషన్ క్లాసులు నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ఓంశాంతి ఆధ్యాత్మిక గురువులు విజయకుమార్, మాధవి గారు ఓంశాంతి సెంట్రల్ హాల్ నందు ఆధ్యాత్మిక మెడిటేషన్ క్లాసులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రాజయోగ మెడిటేషన్ క్లాసులు నేర్పిస్తున్నామని తెలుపుతూ మెడిటేషన్ వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని సత్యమైన మనశ్శాంతితో పాటు మానసిక చింతల నుండి ముక్తులయ్యి అనేక రోగాలకు మెడిటేషన్ మందుగా లభించి భగవంతుని తోడుగా అనుభవం అవుతుందని తెలిపారు. వృద్ధ వయసులో ఏ చింత లేకుండా సంపూర్ణ ఆరోగ్యం మెడిటేషన్ వల్ల లభిస్తుంది అని తెలిపారు. మెడిటేషన్ క్లాసులు హాజరయ్యేవారు పసలపూడి గ్రామంలో ప్రశాంతి ఆశ్రమం నందు సంప్రదించవలెనని తెలిపారు. అనంతరం చైతన్య ఉచిత యోగా సంస్థ గురువు తొగరు మూర్తి మెడిటేషన్ లో ఓం కారం చేయటం వలన మానవుని ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలుపుతూ ప్రాచీన కాలంలో ఋషులు వాతావరణ కాల పరిస్థితులను తట్టుకుంటూ ఆరోగ్యవంతులుగా ఉండడానికి కారణం ఓంకార నాదమే రహస్యం. విదేశాలలో అనేక యూనివర్సిటీలలో ఓంకారనాద

సామర్లకోట విద్యార్థినికి జాతీయస్థాయిలో ర్యాంక్

సామర్లకోట, మేజర్ న్యూస్ : ఇటీవల మహారాష్ట్రకు చెందిన మాస్టర్ ఆర్ట్ కాంపిటీషన్ సంస్థ వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రకళ పోటీల్లో సామర్లకోట స్థానిక తోట గోపాలకృష్ణ మునిసిపల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.శ్యాంసుందర్ మాట్లాడుతూ, తమ పాఠశాలలో 6 వ తరగతి చదువుతున్న పులి బ్యాల అనే విద్యార్థిని జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్ సాధించిందన్నారు. అంతేకాకుండా పాఠశాలకు చెందిన మరో ఆరుగురు విద్యార్థులు బెస్ట్ పెర్ఫార్మర్స్ గా నిలిచి మెడల్స్ ను, సర్టిఫికెట్స్ ను సాధించారు. పతకాలను సాధించిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇస్తూ ఉన్నతస్థాయికి తీసుకువెళ్తున్న చిత్రకళ ఉపాధ్యాయుడు టి. మణికంఠ ను పాఠశాల యాజమాన్యం, సహోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం టి. శ్యాం సుందర్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభలో ఘనంగా వెజ్ ఫెస్ట్ కార్యక్రమం

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట ప్రతిభ పాఠశాలలో సోమవారం ఎల్ కె జి, యుకెజి, 1వ తరగతి చిన్నారులు ఏర్పాటుచేసిన వెజ్ ఫెస్ట్ (మోడల్ కూరగాయల సంత) ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంను పాఠశాల కరెస్పాండెంట్ ఎస్.వి.వి.జి. ప్రకాష్, డైరెక్టర్ సుధారాణి ప్రకాష్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "పాఠాశాలల్లో ఇటువంటి కార్యక్రమాల నిర్వహించడం ద్వారా విద్యార్థులకు తమ నిత్యజీవితం సమాజంతో ఎలా ముడిపడి ఉందో తెలుసుకోవడమేగాక, వాటి ఉపయోగాలు కూడా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులుకూడా తమపిల్లలను మార్కెట్లు, బ్యాంకులు, మొదలగు వాటికి తీసుకునివెళ్లి వాటిపనితీరు, ఉపయోగాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించాలని సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. సునీత, వైస్- ప్రిన్సిపాల్ పి.శ్రీగౌరి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని, విద్యార్థులనుండి కూరగాయలు కొనుక్కుని ఉత్సాహపరిచారు.

2 వేల రైల్వేస్టేషన్లో ఒకేసారి ఆధునీకరణ చేపట్టడం స్వాగతీయం

- రాజమండ్రి రైల్వే స్టేషను రూపురేఖలు మారబోతున్నాయి
- రాజమండ్రి రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన..
- ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తరపున ప్రధానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి వేణుగోపాల్ కృష్ణ, ఎంపీ భరత్ రామ్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : భారతదేశంలో సుమారు 2 వేల రైల్వేస్టేషన్లో ఒకేసారి ఆధునీకరణ చేపట్టడం అనేది ప్రధానమంత్రి నరేంద్ర హోయ్ మోడీ తీసుకున్న గొప్ప నిర్ణయమని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమ సమాచార పౌర సంబంధాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం ఉదయం గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోని 554 అమృత్ భారత్ స్టేషన్లు మరియు 1500 రైల్వే ఫ్లైఓవర్/అండర్‌పాస్‌ల పునరుద్ధరణతో సహా దేశ వ్యాప్తంగా 2వేల రైల్వే ప్రాజెక్టులకు వర్చువల్ ద్వారా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేస్తారు. ఇందులో భాగంగా రూ.270 కోట్లతో రాజమండ్రి రైల్వే స్టేషను పునరాభివృద్ధి పనులు జరగనున్నాయి. ఈ శంకుస్థాపన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ,రాజమండ్రి ఎంపీ భరత్ రామ్, బీజేపీ సీనియర్ నేత సోము వీర్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ రాజమండ్రి రైల్వే స్టేషన్ 1845వ సంవత్సరంలో పనులు మొదలు కాగా 1852 సంవత్సరంలో పూర్తయిందని అన్నారు. ఆనాడు ధవలేశ్వరం ఆనకట్ట నిర్మాణానికి సంబంధించి మెటీరియల్ ను అందించటంలో ఈ రైల్వే స్టేషన్ ప్రధాన భూమిక పోషించిందని అన్నారు. 172 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ రైల్వే స్టేషన్ ను అతి పురాతనమైనదిగా పేర్కొనవచ్చు అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద రైల్వే వ్యవస్థ ఒక్క భారతదేశంలో మాత్రమే ఉందని అన్నారు. భారతదేశంలోని రైల్వే వ్యవస్థను మరింత ఆధునికరించే దిశగా నేడు పిఎం చర్యలు చేపట్టడం స్వాగతియ్యమన్నారు. ఇప్పటికే వందే భారత్ ట్రైన్ ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో రైల్వే స్టేషన్‌లో కొన్ని ఇబ్బందికర పరిస్థితులు ఉండేవని నేడు గ్రీన్ టాయిలెట్లను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పేద మధ్యతరగతి ప్రజల రవాణా కొరకు మరింత సౌలభ్యం సౌకర్యాలు అందిస్తూ భారత ప్రజల మనసుకు గెలుచుకునే విధంగా రైల్వే స్టేషన్ అభివృద్ధిని స్వాగతిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర భాయ్ మోడీకి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తరుపున నా తరఫున హృదయపూర్వక అభినందనలు చేస్తున్నానన్నారు. రాజమండ్రి నగరపాలక సంస్థ పరిధిలో రూరల్ నియోజకవర్గానికి సంబంధించి కొన్ని స్లమ్ ప్రాంతల్లో మురుగు నీరు పారుదల సక్రమంగా లేక డ్రైన్లు దుర్గంధపూరితంగా ఉన్నాయని వాటిని రైల్వే శాఖ అధికారులు అభివృద్ధి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజా సౌకర్యమే ప్రధానమైన అభివృద్ధిని ఎంతో చరిత్ర కలిగిన రాజమండ్రి రైల్వే స్టేషన్ ను అధునాతన సౌకర్యాలతో ఆధునికరించి ప్రజలకు అంకితం చేయడంలో మా వంతు సహకారం కూడా అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఎం పి మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాలుగా రాజమండ్రి రైల్వే అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, రైల్వే ఉన్నతాధికారులకు పంపడమే కాకుండా.. అనేక సార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రిని స్వయంగా కలిసి వివరించినట్లు తెలిపారు. ఆ ప్రతిపాదనలకు స్పందించి అమృత భారత్ స్టేషను పథకంలో రూ.270 కోట్లు మంజూరు చేయడం పట్ల ప్రధాని మోదీకి, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ఎంపీ భరత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడున్న ప్రధాన రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనులలో భాగంగా అయిదు బళ్ళ మార్కెట్ వద్దకు వెళ్ళబోతోందని, అద్భుతమైన వెలివేషన్‌తో అత్యంత అధునాతన సౌకర్యాలతో రైల్వే స్టేషను రూపు రేఖలు సంపూర్ణంగా మారబోతున్నాయని చెప్పారు. ఫైవ్ స్టార్ రేంజ్ లో రైల్వే స్టేషను ఆధునికతను సంతరించుకుని ఇంటిగ్రేటెడ్ రైల్వే స్టేషనుగా మారబోతోందన్నారు. ఇప్పటికే రాజమండ్రి రైల్వే స్టేషన్లో కొత్తగా 4, 5 ప్లాట్ ఫారములు వచ్చాయని, తూర్పు రైల్వే స్టేషను వైపుగా 6వ ప్లాట్ ఫారం రాబోతోందని తెలిపారు. భవిష్యత్తులో వేగవంతమైన వందే భారత్ వంటి రైళ్ళు అనేకం రానున్న దృష్ట్యా గోదావరి నదిపై మరో కొత్త వంతెనకు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి అందజేశానని, ప్రస్తుతం పరిశీలనలో ఉందన్నారు. ఇది కాకుండా కొవ్వూరు - భద్రాచలానికి కొత్త లైన్ పడుతోందని, విశాఖ - విజయవాడ థర్డ్ లైన్ వేస్తున్నారని ఎంపీ తెలిపారు. పోర్ట్ లైన్ ఆవశ్యకత కూడా ఉందన్నారు.

రైల్వే స్టేషను రోడ్డు వెడల్పు చేయాల్సి ఉందని..ఇందుకు గాను వీల్ పురం వద్ద 4000 గజాల స్థలాన్ని రైల్వే శాఖకు అప్పగించినట్టు తెలిపారు. గోదావరి రైల్వే స్టేషను వద్ద మూడున్నర ఎకరాల స్థలం రైల్వే శాఖకు సంబంధించినది ఉందని, దానిని పార్కింగ్ నిమిత్తం ప్రతిపాదన చేశామన్నారు మెయిన్ రోడ్డులో పార్కింగ్ కు అసౌకర్యంగా ఉంటోందన్నారు. దానికి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టు తెలిసిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలిసారిగా దేశంలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీదుకున్నది ప్రధాని మోడీయేనని అన్నారు. 2014 నుండి 2023 వరకూ ఈ తొమ్మిదేళ్ళలో రైల్వే అభివృద్ధి చాలా గణనీయంగా జరిగిందని ఎంపీ భరత్ అన్నారు. మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కోట్లాదిమంది ప్రయాణం చేసే రైల్వే వ్యవస్థ అత్యంత ప్రాధాన్యత నిస్తూ లాజిస్టిక్ హబ్ గా ప్రత్యేక గుర్తింపు తిసుకుని వస్తున్నారని, ఇది గిన్నిస్ బుక్ లో నమోదయ్యే అంశమని పేర్కొన్నారు. సముచితమైన ఆలోచన విధానంతో అత్యాధునిక సాంకేతిక కలిగిన సిగ్నల్ వ్యవస్థను మెరుగుపరిచారన్నారు . రైల్వే రంగంలో ఇది ఒక చారిత్రాత్మకం సోము వీర్రాజు అన్నారు. కార్యక్రమంలో చిన్నారులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వికసిత్ భారత్, వికసిత్ అమృత్ అంశంపై వ్యాచరచన, డ్రాయింగ్ వ్యాయామ పోటీల్లో విజేతలైన చిన్నారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను మెమెంటో సర్టిఫికెట్స్ ను మంత్రి వేణుగోపాలకృష్ణ, మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ ది ఏడి ఆర్ ఎం డి. శ్రీనివాసరావు, ప్రోగ్రాం ఇంచార్జి డి. ప్రసాద్ తదితతులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

- గోడ ప్రతిని ఆవిష్కరించిన కలెక్టర్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 26వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ జరిగిన కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడ ప్రతిని కలెక్టర్ మాధవీలత, జెసి తేజ్ భరత్, ఎల్ డి ఎమ్ డివి ప్రసాద్, డి ఆర్వో జి. నరసింహులు తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులకు మరియు డిగ్రీ చదివే విద్యార్థులకు ఆర్థిక అవగాహన కల్పించాలన్నదే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని పిలుపు నిచ్చారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా పాఠశాల, డిగ్రీ చదివే విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహిస్తున్న చిత్రలేఖనం, వక్తృత్వ, క్విజ్ పోటీలలో పాల్గొనాలని, ఆయా కాలేజీల యాజమాన్యాలు, స్కూల్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు వీటిల్లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. ప్రతీ ఏటా ఫిబ్రవరి నెలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. . ఫిబ్రవరి 26వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, పాఠశాల విద్యార్థులకు మరియు డిగ్రీ చదివే విద్యార్థులకు ఆర్థిక అవగాహన కల్పిండం, బ్యాంకు ఖాతాలు లేనివారికి కొత్త బ్యాంకు ఖాతాలని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ , ఎల్ డి ఎమ్ డి వి ప్రసాద, డి ఆర్వో జి. నరసింహలు, టూరిజం ఆర్ డి వి. స్వామీ నాయుడు, ట్రైనర్ ఏస్ డి సీలు పి. సువర్ణ, ఎమ్. భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు..

నేడు మహారాణి సత్రం నందు ఉచిత కంటి వైద్య శిబిరం

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో గల శ్రీ రాజా వత్సవాయి బుచ్చి సీతాయమ్మ మహారాణి సత్రం వారి ఆధ్వర్యంలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి నిర్వహణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడునని, కార్యనిర్వాహణాధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఈ శిబిరం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1గంట వరకు సత్రం వద్ద నిర్వహించబడునని ఈ అవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇఓ తెలిపారు.

రజక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో..

- రజకుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వేణుగోపాలకృష్ణ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేత్రత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ప్రయోజనం అందించే దిశగా చర్యలు చేపట్టి నేరుగా వారి ఇళ్లకే లబ్ధిని అందించడం జరిగిందని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం రాజమండ్రి రూరల్ మండలం ధవలేశ్వరం జక్కంపూడి సీతారత్నం మెమొరియల్ హాల్లో నిర్వహించిన రజకుల ఆత్మీయ సమావేశానికి మంత్రి వేణుగోపాలకృష్ణ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి ఉన్న బలహీనవర్గాల అభ్యుదయానికి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారికి ఆర్థిక భరోసాను కల్పించారన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి పిల్లలను ఉన్నత చదువులు అభ్యసించే దిశగా ఫీజు రియంబర్స్మెంట్ కల్పించారన్నారు. కష్టం తప్ప కల్మషం లేని సోదరులు రజకులని వారు ఆర్థికంగా పేదవారైనప్పటికీ నిబద్ధతతో అంకితభావంతో పని చేస్తారని పేర్కొన్నారు. కులాలను కించపరిచి మాట్లాడితే అటువంటి వారిని శిక్షించే చట్టం నేను మంత్రిగా ఉన్న సమయంలో రావడం జరిగిందన్నారు. కులవృత్తినే చేయాలని ఎక్కడే లేదని వారి జ్ఞానం వల్ల ప్రపంచంలో అత్యంత ఉన్నత స్థానంలో నిలిపేందుకు విద్య ఎంతో అవసరమని ఇది గుర్తించిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాడు విద్యకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన పథకం యొక్క ప్రయో జనాన్ని పొందిన వారు నేడు కార్పొరేట్ స్థాయి సంస్థల్లో ఉన్నత ఉద్యోగాల్లో గౌరవించదగ్గ స్థితిలో ఉన్నారన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా 45 సంవత్సరాల దాటిన వారికి చేయూత పథకాన్ని అందించి ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. దీంతో పాటు ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు, డ్వాక్రా ద్వారా ఆసరా రుణమాఫీ, పెద్దవారికి వృద్ధాప్య పెన్షన్ అందించడమే కాకుండా విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అమ్మ ఒడి నుంచి విదేశీ విద్య వరకు ఫీజు రియంబర్స్మెంట్‌తో ప్రోత్సహిస్తూ పేదవారు ఉన్నత విద్యను అభ్యసించే దిశగా వారికి భరోసాను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి వైద్య విభాగం అధ్యక్షుంలు డాక్టర్ అనసూయ పద్మలత, రజక నాయకులు పాల్గొన్నారు.

రైతులకు శుభవార్త

- ఖర్చు తక్కువ ఆదాయం ఎక్కువ
- కొత్తరకం పొగాకు వ్యవసాయానికి వి.ఆర్.పురంలో ఆదరణ
- ప్రముఖ రైతు మాదిరెడ్డి సత్తిబాబు

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : ఖర్చు తక్కువ ! ఆదాయం ఎక్కువ ..! నూతన పొగాకు వ్యవసాయానికి రైతులు శ్రీకారం చుట్టారని,ప్రముఖ రైతు మాదిరెడ్డి సత్తిబాబు,అన్నారు.సోమవారం "గ్రాండ్ పిలిప్స్" ఇండియా(ప్రైవేటు) లిమిటెడ్,వారి బ్రాండ్, ఒంగోలు కేంద్రంగా కొనుగోలు జరుగుతుందని ఆయన అన్నారు. వరరామచంద్రాపురం,మండలంలో కొంతమంది రైతులు,ఈ వ్యవసాయంపై ఆశక్తి చూపారని ఆయన తెలిపారు. కిత్తనారతో అవసరం లేదు, బట్టలతో పనిలేదు. ఖచ్చితమైన ధరతో సింగిల్ టైం పేమెంట్,ధర నిర్ణయించబడుతుందని ఆయన తెలిపారు. "బెయిళ్ళ"రూపంలోప్యాకింగ్ చేస్తారనిఆయన అన్నారు.వచ్చేఏడాది ఎక్కువ వ్యవసాయం చేసేందుకు రైతులు ఆశక్తి చూపుతున్నారని ఆయన తెలిపారు.ఈవ్యవసాయాన్ని వీరారెడ్డి,రమేష్ రాజు,గ్రాండ్ పిలిప్స్ ఇండియా (ప్రైవేట్) లిమిటెడ్, కంపెనీ ఉద్యోగులు ఆధ్వర్యంలో ఈ వ్యవసాయానికి ప్రాధాన్యత కల్పిస్తూ ఎక్కువ విస్తీర్ణంలోవ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నారని ఆయనఅన్నారు.ఈసంత్సరం ధర భారీగా ఉండటంతో!వచ్చే సంత్సరం రైతు ఈ పొగాకు వ్యవసాయం చేసేందుకు మొగ్గుచూపుతున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.కొనుగోళ్లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రైతు కాపారపు ఉమామహేశ్వరరావు, తదితర రైతులు పాల్గొన్నారు.

శనగలు కనీస మద్దతు ధర క్వింటా ఒక్కింటికి రూ.5440/-

- ఫిబ్రవరి 27 నుంచి రైతులు ఆర్బికేలలో పేర్లు నమోదు చేసుకోవాలి
- జేసి తేజ్ భరత్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తూర్పు గోదావరి జిల్లా నందు 2023-24 సంవత్సరంలో రబీ సీజన్లో రైతులు పండించిన శనగలు మద్దతు ధర క్వింటా ఒక్కింటికి రూ.5440/- చొప్పున కొనుగోలు చేయుటకు నిర్ణయించడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ నిర్ణయం మేరకు రైతు భరోసా కేంద్రాలు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించటానికి నిర్ణయించటం జరిగినదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము మార్క్ ఫెడ్ ద్వారా శనగలు కొనుగోలు కేంద్రాలను రైతు భరోసా కేంద్రాలు వద్ద, శాంపిల్స్ పరిశీలన మరియు " ఈ - క్రాప్ "లో నమోదు అయిన రైతులను రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు తమ పంట శాంపిల్స్ ను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి శనగలు నాణ్యత ప్రమాణాలతో సరిచూసుకొని, రైతులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకుని పంటకు తగిన మద్దతు ధరను పొందవలసి నదిగా జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ డి. ప్రతాప్ తెలిపారు..ఇతర వివరముల కొరకు రైతు భరోసా కేంద్రాల వద్ద సంప్రదించవలసినదిగా తెలియజేశారు. కావున రైతులందరూ ది.27-02-2024 నుండి తమ యొక్క పేర్లను నమోదు చేసుకోగలరు. జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కోనుగోలు కమిటి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

15.13 కోట్లతో సామర్లకోట రైల్వే స్టేషన్ అభివృద్ధికి శ్రీకారం

- వర్చువల్ పద్ధతిలో పనులు ప్రారంభించిన ప్రధాని మోదీ

సామర్లకోట, మేజర్ న్యూస్ : దేశంలో మునుపెన్నడూ జరగని అభివృద్ధి కార్యక్రమాలు గత పది సంవత్సరాల నుండి పేదలకు సంక్షేమం మరియు మౌలిక వసతులను కల్పించడం ద్వారా నరేంద్ర మోడీ నాయకత్వంలో చూడడం జరుగుతుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకూరి సూర్యనారాయణ రాజు పేర్కొన్నారు. అమృత్ భారత్ స్టేషన్ అభివృద్ధిలో భాగంగా రూ.15.13 కోట్లతో సామర్లకోట రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు మరియు విజయవాడ డివిజన్ పరిధిలో పలు రైల్వే స్టేషన్లో ఆధునీకరణకి సంబంధించి వర్చువల్ విధానంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం పనులను ప్రారంభించడం జరిగింది.సామర్లకోట రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ ఫారం పై కార్యక్రమాన్ని నిర్వహించగా బి.జే.పి నాయకులు,రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.ముఖ్య అదితులుగా హాజరైన సూర్యనారాయణ రాజు, ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ లు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పుడు నుంచి రైల్వేకు సంబంధించి అతి తక్కువ అభివృద్ధి జరిగిందని కానీ ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలతో ప్రతి సెక్టార్ను అభివృద్ధి చేయడంతో పాటు రైల్వేన సెక్టార్ నీ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. సుమారు 72 కార్యక్రమాల ద్వారా సుమారు 3141 కోట్ల రూపాయలతో ఆంధ్ర ప్రదేశ్ లో అభివృద్ధి తో పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అనేక సంవత్సరాలుగా కోనసీమ రైలు కల కాగా ప్రధాని నరేంద్ర మోదీ సుమారు కోనసీమ రైల్వే లైన్లు కి సుమారు 1000 కోట్లు కేటాయించడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వీడియో ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్,పెద్దాపురం బిజెపి కన్వీనర్ విత్తనాల వెంకటరమణ,పైడా భావన ప్రసాద్,తుమ్మల పద్మజ,విజయవాడ డివిజన్ నోడల్ ఆఫీసర్ ఏడిఆర్ఎం రామకృష్ణ,సుంకవిల్లి బాపిరాజు లు పాల్గొన్నారు.అంతకు ముందు పలువురు విద్యార్థినిలచే పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, వారికి బహుమతి ప్రదానం కార్యక్రమాన్ని ముఖ్య అదితుల చేతులు మీదుగా నిర్వహించారు.

గ్రామీణ క్రీడాల వసతుల కల్పనకు కృషి

- వైసీపీ కాకినాడ ఎంపీ అభ్యర్థి సునీల్

సామర్లకోట, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో గ్రామీణ క్రీడాలకు సీఎం జగన్ మోహన రెడ్డి చేస్తున్న కృషిలో భాగంగా సామర్లకోట జూనియర్ కళాశాల గ్రౌండ్స్ లో ఏర్పాటు చెయ్యనున్న ఇండోర్ స్టేడియం లో అన్ని వసతులు ఏర్పాటు చేసేందుకు తనవంతు కృషి చెయ్యనున్నట్టు కాకినాడ పార్లమెంట్ నియోజక వర్గ వైసీపీ ఇంచార్జి చలమలశెట్టి సునీల్ హామీ ఇచ్చారు. సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్ లో గత రెండు రోజులుగా జరుగుతున్న వైఎస్ఆర్ మెమోరియల్ అంతర్ జిల్లాల ఖోఖో పురుషులు, మహిళల చాంపియన్ షిప్ పోటీలను ఆదివారం రాత్రి సునీల్ పెద్దాపురం వైసీపీ ఇంచార్జి దవులూరి దొరబాబు తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడా ప్రాంగణంలో క్యాంపు ఫైర్ ను సునీల్, దొరబాబు లు ప్రారంభించారు. అనంతరం సునీల్ మాట్లాడితూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా విద్యకు ముఖ్యమంత్రి జగన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాలపై ఆసక్తి ఉన్న యువతను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర క్రీడాలను నిర్వహిస్తూ వారిలో ప్రతిభను వెలికితీసే కార్యక్రమం చెపేదితున్నారన్నారు. రానున్న రోజుల్లో స్థానిక ప్రాంగాణంలో డిగ్రీ కళాశాలతో పాటు, ఇండోర్ స్టేడియం నిర్మాణాలకు ముఖ్యంత్రి చర్యలు చేపడుతుండగా ఇండోర్ స్టేడియంలో క్రీడాలకు సంభందించి అన్ని సౌకార్యాలు కల్పించేందుకు తాను పూర్తి సహకారం అందించనున్నట్టు చెప్పారు. కాగా రాష్ట్రస్థాయి చాంపియన్ షిప్ ఖోఖో క్రీడలు ఎంతో ఆర్భాటంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్, కార్యదర్శి ఊబా జాన్ కెనడి లను ఆయన అభినందించారు. కార్యక్రమం లో ఇంచార్జి దొరబాబు కాకినాడ అభ్యర్థి సునీల్ ను దుస్సాలువా, జ్ఞాపికాలతో ఘనంగా సత్కరించి గౌరవించారు. కార్యక్రమం లో ఇంకా రాష్ట్ర కార్మిక నాయకులు, వైసీపీ సీనియర్ నాయకులు దవులూరి సుబ్బారావు, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్ పర్సన్ ఆవాల ర

ప్రతీ అర్జీకి నాణ్యతతో కూడిన పరిష్కారం

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన నాణ్యతతో కూడిన పరిష్కరించాలని కె ఆర్ సి డివిజన్ తహసిల్దార్ సత్యనారాయణ రాజు అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ఆర్డీవో తరపున కెఆర్సి డివిజన్ తహసిల్దార్ సత్యనారాయణ రాజు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రాజు ప్రజల నుంచి వచ్చిన 6 అర్జీలను స్వీకరించారు. రెవిన్యూ, హౌసింగ్, పౌరసరఫరాలు, భూమి రి సర్వే టిడ్కో గృహాలు మంజూరు కొరకు దరఖాస్తు తదితర అంశాలకు సంబంధిచి 6 నుంచి అర్జీలను స్వీకరించామన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం స్పందన, జేకేసి ద్వారా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి జిఎల్ఎస్. దేవి, మునిసిపల్ కార్పొరేషన్, డివిజనల్ పంచాయతీ అధికారి, ఐసిడిఎస్ సివిల్ సప్లైస్, బిసి వెల్ఫేర్, ఏపీఎస్ఆర్టీసీ, హౌసింగ్, ఇరిగేషన్, ఆర్.డబ్ల్యూఎస్, ఫైర్, సాంఘిక సంక్షేమ,వైద్య,ఆరోగ్య,లేబర్, పశుసంవర్ధక, పరిశ్రమలు, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఆర్డీఓ స్పందనకు 16 అర్జీలు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 16 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ ఎం.బాలామణి, ఐసిడిఎస్ సిడిపిఓ జి.ఉష, హౌసింగ్ ఏఇ రవిశంకర్, హెచ్‌డబ్లూఓ విశాలాక్షి, డివైఇఓ కార్యాలయ సిబ్బంది రాంబాబు, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, డిటి భానుకుమార్, దయానందరాజు, నారాయణ, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం మార్గదర్శకలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

- ఎన్నికల అధికారి డా.కె.మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లాలో నియమించిన 16 నోడల్ అధికారులు, అనుబంధ అధికారులు భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకలకు అనుగుణంగా జిల్లా ఎన్నికల అధికారిచే కేటాయించబడిన వారి విధులను పూర్తి జవాబుదారీతనంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.మాధవీలత ఆదేశించారు. సోమవారము మధ్యహ్నం కలెక్టర్ కార్యాలయ దృశ్య విజ్ఞాన సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, వారీ అనుబంధ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణ పూర్తి అయ్యే వరకు ప్రతి ఒక్క నోడల్ అధికారి వారికీ కేటాయించినా బాధ్యతలని సమర్థ వంతంగా పూర్తి చెయ్యాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో 16 నోడల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ సంభందిత నోడల్ అధికారులు ప్రణాళిక పై సమిక్ష నిర్వహిస్తారని, అందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. స్వీప్ కార్యకలాపాల పై ఇటీవల జరిగినా ఎన్నికల కమిషన్ సమావేశములో జిల్లాకి చెందిన నోడల్ టీమ్ చక్కటి ప్రజంటేషన్ ఇవ్వటం జరిగిందన్నారు. అదే విధంగా మిగిలిన నోడల్ అధికారులు కూడా వారీ బాధ్యతలు, విధులు నిర్వర్తించడం కోసం మార్గదర్శకాలను తెలుసుకుని, అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం

చేసుకోవాలనీ పేర్కొన్నారు. ప్రతీ ఒక్క నోడల్ అధికారి వారీ అనుబంధ అధికారులతో సమన్వయం ముఖ్యం అన్నారు. అధికారుల డ్యూటీ లపై జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ పాటు రాష్ట్ర స్థాయి శిక్షణా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. పదహారు నోడల్ అధికారుల విధి నిర్వహణ పై విధులు , బాధ్యతలు, సూచనలు, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పై జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ వివరించారు. విధి నిర్వహణలో నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు మార్గదర్శకాలను అతిక్రమిస్తే ఏదైనా తీవ్రంగా పరిగణించడం జరుగుతుందనీ తెలియచేశారు.మానవ అభివృద్ధి, నిర్వహణ సామర్థ్యం నోడల్ అధికారి జిల్లాలో మొత్తం మానవశక్తి అవసరం, వారి లభ్యత, వారి డేటాను పొందడం, దాని విశ్లేషణ, నియామకం, పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ చేయడం , పోలింగ్ ముందస్తు తదుపరి ఏర్పాట్లు చేయడం బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ నిర్వహణకు నోడల్ అధికారి - అన్ని ఎన్నికల సంబంధిత అధికారులు/అధికారుల సామర్థ్యాన్ని పెంపొందించడం మరియు శిక్షణ ఇవ్వడం, శిక్షణా వేదిక ఏర్పాట్లు మరియు అన్ని లాజిస్టిక్‌లు, శిక్షణా సామగ్రి, వాటి పంపిణీ మరియు అవసరమైతే రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు వారి ఏజెంట్లకు శిక్షణ/శిక్షణ సామగ్రిని నిర్వహించడం బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, పోలీసు సిబ్బంది శిక్షణ కోసం సమన్వయం సాధించాలన్నారు.

ఎన్నికల సామాగ్రి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అవసరాలను అంచనా వేయడానికి (చట్టబద్ధమైన మరియు చట్టబద్ధత లేని ఫారమ్‌లు, చెరగని ఇంక్‌లు, బ్యాలెట్ పేపర్లు మరియు అన్ని ఇతర పోల్ మెటీరియల్‌లు మొదలైనవి) ముందస్తుగా అంచనా వేయాలన్నారు. ఎన్నికలు సజావుగా సాగడానికి ప్రధాన ఎన్నికల అధికారులు పంపిణీ చేసే వస్తు సామాగ్రి స్వికరించి తదుపరి పంపిణీ చేయడం పై రవాణా ఇతర అనుబంధ వ్యవస్థ పై కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. రవాణా నిర్వహణకు నోడల్ అధికారి ఎన్నికలలో ఉపయోగించాల్సిన అన్ని రకాల వాహనాలు, రవాణా అవసరాలు, లభ్యతను అంచనా వేయడం, ముందస్తుగా సమీకరణ చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్, డి ఆర్వో జి. నరసింహులు, కే ఆర్ ఆర్ సీ ఎస్ డీ టి - ఆర్. కృష్ణ నాయక్, ఇతరా అధికారులు పాల్గొన్నారు.

నేడు స్పందనలో వచ్చిన అర్జీలు సంఖ్య 177

- స్పందనలో వచ్చిన ప్రజా సమస్యలు నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలి
- కలెక్టర్ డా.మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన, జెకె సీలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యతతో కూడిన విధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.కె. మాధవీలత అధికారులు ఆదేశించారు

సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. మాధవీ లత, జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, డి ఆర్ ఓ జి నరసింహులు తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.మాధవీలత మాట్లాడుతూ స్పందన, జగనన్నకు చెబుదాంలో వివిధ సమస్యలపై ప్రభుత్వ శాఖలకు ప్రజల నుంచి అందిన వినతుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని సకాలంలో పరిష్కరించాలని జలస్థాయి అధికారులు ఆదేశించారు. ఆయా ప్రభుత్వ శాఖలు తమకు సంబంధించి ఆన్‌లైన్‌లో పంపిన వినతులను పరిశీలించి వాటిపై స్పందించాల న్నారు. స్పందనలో వివిధ సమస్యలపై 177 వినతులులను ప్రజల నుంచి స్వీకరించడం జరిగిందన్నారు . రెవిన్యూ శాఖ సమస్యలపై 77, హోమ్ డిపార్ట్మెంట్ 27, కన్స్యూమర్ ఎఫైర్స్ సివిల్ సప్లై 20, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ 20, హౌసింగ్ 6, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 6, అగ్రికల్చర్ 4, విద్యుత్ 4, మహిళా సంక్షేమం 3, ట్రాన్స్పోర్ట్ అండ్ బిల్డింగ్స్ 2,గ్రామ సచివాలయం, వైద్య ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం ఒక్కొక్కటి చొప్పున అర్జీలు వచ్చాయని పేర్కొన్నారు.

రాజమండ్రి సెంట్రల్ జైలులో కాకినాడ ఐడిఎ సభ్యులచే మెగా దంత వైద్య చికిత్స శిబిరం

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : స్థానిక రాజమండ్రి కేంద్ర కారాగారం లోని ఖైదీలకు కాకినాడ ఐడిఎ సభ్యులచే మెగా దంత వైద్య చికిత్సా శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కారాగార డిప్యూటి సూపరిండెంట్ అద్యక్షతన, కారాగార వైద్య నిపుణులు డా కోమలి, డా రాజేశ్వరి ఆధ్వర్యాన కాకినాడ కి చెందిన 12 మంది దంత వైద్య నిపుణులు 256 మంది ఖైదీల కు దంత వైద్య చికిత్సలు అందించారు. కాకినాడ ఐడిఎ ఉపాధ్యక్షుడు డా వెంకటపతి మాట్లాడుతూ" ఇక్కడ కారాగారం లోని దంత వైద్యశాల లో మంచి వైద్య సదుపాయాలు కలిగి ఉండటం వల్ల ,ఇక్కడ ఖైదీలకు మేమందరం సంతృప్తికరంగా దంత వైద్య సేవలందించగలిగామని అన్నారు.ఈ వైద్య శిబిరంలో చికిత్స చేసిన అందరికీ 25 వేల రూపాయల విలువైన మందులు, బ్రష్ లు,పేష్టులు, మౌత్ వాష్ లు అందచేశామని తెలిపారు.

కాకినాడ ఐడిఎ అద్యక్షుడు డా నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ" మా ఐడిఎ సభ్యుల సహకారంతో మొత్తం 256 మంది ఖైదీల కు అన్ని రకాల దంత వైద్య చికిత్స లు చేసామని,పంటి నొప్పుల తో బాధపడుతున్న వారికి రూట్ కెనాల్ ట్రీట్మెంట్ చేసామని, బాగా పాడయిన దంతాలు తీసీవేయటం, పిప్పి పళ్ళు ఉన్న వారికి ఫిల్లింగ్ లు చేసామని అన్నారు. ఇటువంటి దంత వైద్య శిబిరం మా ఐడిఎ కాకినాడ చరిత్ర లో మొదటి సారని అన్నారు. రాష్ట్ర ఐడిఎ సి డి హెచ్ కవ్వీనర్ డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" ఇక్కడ ఉన్న ఖైదీల కు మా కాకినాడ ఐడిఎ తరపున ఈ దంత వైద్య చికిత్స శిబిరం నిర్వహించారు చాలా ఆనందంగా ఉన్నదని, మాకు ఈ అవకాశం కలగచేసిన జైలు సూపరిండెంట్ రాహుల్‌కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. అలాగే ఈ వైద్య శిబిరం ఇంత విజయవంతంగా జరగటానికి సహకరించిన జైలు అధికారుల కు,వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ధన్యవాదాలు తెలుపుకుంటు న్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు డా పద్మావతి, డా నిఖిల, డా మనోజ్, డా సిరాజ్, డా శివగణేష్, డా కార్తిక్, డా స్వరూప్, డా సుదర్శన్, డా అజయ్ ,డా అమృత్ వైద్య సేవలందించారు. ఈ మెగా దంత వైద్య శిబిరానికి యూనిఫై ఫార్మా కంపెనీకి చెందిన శ్రీధర్, క్రాంతి, కిరణ్ సహాయ సహకారాల ందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఖైదీలు ,జైలు అధికారులు,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

దారిదోపిడీకి గురైన రెండు కోట్ల మూడు లక్షల విలువైన(సుమారు 3.5 కేజీల) బంగారు నగలు రికవరీ

- రూ.15 లక్షల విలువైన రెండు కార్లు స్వాధీనం - 9 మంది ముద్దాయిలు అరెస్టు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ది.21.02.2024 సాయంత్రం సుమారు 06.00 గం. లకు జంగారెడ్డిగూడెం నుండి భీమవరం కారులో వెళుతున్న బంగారు నగల వ్యాపారి బాలు నాథూరాం కారును తమ ఇన్నోవా కారుతో అడ్డగించిన 5 మంది ముద్దాయిలు, వారిని మరియు వారి డ్రైవరు ను బెదిరించి, తమ కారులో ఎక్కించుకుని, బంగారు నగలతో వున్న వారి కారును వారిలో వొక ముద్దాయి నడుపు చుండగా, మరొక బ్రేజా కారులో మిగిలిన ముద్దాయిలు వెంటరాగా, వారిని రాజమహేంద్రవరం 4 వ వంతెన వద్ద జీరో పాయింట్ వద్ద వారి కారులోని బంగారు నగలు సుమారు 3.5 కేజిలు మరియు నగదు సుమారు 5 లక్షలు దొంగిలించి, వారిద్దరినీ, వారి కారును అక్కడ వదిలి పారిపోయినారు. దీనిపై బాలు నాథూరాం యిచ్చిన రిపోర్ట్ పై నల్లజర్ల పోలీస్ స్టేషన్ లో డెకాయిటీ కేసు నమోదు చేయడమైనది. ఈ కేసులో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి. జగదీష్ మొత్తం 4 స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి, టెక్నికల్ సాక్ష్యాలను, పాత నేరస్థుల కదలికలను పరిశీలించుచుండగా, రాజమహేంద్రవరం నుండి కొంతమంది అనుమానాస్పదమైన వ్యక్తులు వొక ఇన్నోవా క్రిష్ట కారు లోనూ, స్విఫ్ట్ డిజైర్ కారు లోనూ విజయవాడ వైపు వస్తున్నారని తెలిసి, పై కేసులో దర్యాప్తులో వున్న ఈ దిగువ పేర్కొన్న అధికారులు మరియు సిబ్బందిని నేరస్తులను పట్టుకొని విచారించుటకు నియమించగా, వారు ఈ రోజు ఉదయం సుమారు 09.30 గం.లకు ఈ దిగువ పేర్కొన్న 5 మందిని మరియు వారికీ సహకరినిచిన మిగతా 4 మందిని మొత్తం 9 మందిని అరెస్ట్ చేసి, వారి వద్దనుండి మొత్తం 181 బంగారు గొలుసులు, కరిగించిన బంగారం ముద్దలు మొత్తం సుమారు 3.5కేజిల బంగారు నగలు స్వాదీనం చేసుకోవడమైనది. ఈ కేసులో ఇంకా కొంతమంది ముద్దాయిలు పరారిలో వున్నారు. వారిని కుడా అరెస్టు చేయడం జరుగుతుంది.

అరెస్టు చేయబడిన ముద్దాయిల యొక్క వివరములు:

1) చలపాక వెంకటేష్ , తండ్రి:భాస్కర రావు, 35 సం. విశ్వబ్రాహ్మణ, సుబ్బమ్మపేట, జంగారెడ్డిగూడెం.2) మద్దిపాటి కళ్యాణ్, తండ్రి: రాజా రావు, 28 సం. కాపు, వాటర్ ప్లాంట్ నిర్వహణ, త్రివేణి కాలేజీ జంక్షన్, జంగారెడ్డిగూడెం.3) కోడూరి రవితేజ, ఏ రవి, తండ్రి: మోహన రావు, 25 సం., కాపు, ఉల్లిపాయాల వ్యాపారం, పద్మశ్రీ థియేటర్ వద్ద, బుట్టాయిగూడెం రోడ్డు, జంగారెడ్డిగూడెం.4) కోనా శ్రీనివాస్, ఏ నాని, తండ్రి: శ్రీను, 28 సం. కాపు, కార్ డ్రైవరు, జంగారెడ్డిగూడెం.5) వేముల మంజుబాబు, తండ్రి: దుర్గా రావు, 22 సం. కాపు, రామలకుంట చెరువు, జంగారెడ్డిగూడెం.6) షేక్ నాగూర్ మీరావల్లి, తండ్రి: మస్తాన్ వల్లి, 22 సం. ముస్లిం, కార్ డ్రైవరు, నాగ దేవత గుడి వెనుక, మార్కెట్ యార్డ్ వద్ద, జంగారెడ్డిగూడెం.7) వేముల మోహన్ సాయి, ఏ సాయి, తండ్రి: దుర్గా రావు, 24సం. కాపు, కోర్టు వద్ద, ఆటో నగర్, జంగారెడ్డిగూడెం.8) మోహన్ నారాయణ్ కుంబాకర్, తండ్రి: నారాయణ, కుంబాలు కులం, మునసుబు గారి వీధి, అశ్వారావుపేట రోడ్డు, బంగారు నగల తయారీ పని, జంగారెడ్డిగూడెం. 9) పమిడిపల్లి బ్రహ్మాజీ, తండ్రి: శ్రీనివాస రావు, 36 సం. విశ్వబ్రహ్మణ, బంగారునగల తయారీ, మునసుబు గారి వీధి, అశ్వారావుపేట రోడ్డు, జంగారెడ్డిగూడెం.పై కేసును అతి తక్కువ సమయంలో చేదించి, ముద్దాయిలను అరెస్టు చేసి, వారి వద్ద నుండి దోపిడీ సొత్తును రికవరీ చేసిన అధికారులను మరియు సిబ్బంది జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి, అప్రిసియేషన్ సర్టిఫికెట్లు అందజేసినారు.

జిల్లాను పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- మార్చి మూడో తేదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి
- కలెక్టర్ డా. కే.మాధవీలత

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : జిల్లాలోని 5 సంవత్సరాలలోపు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి మార్చి మూడవ తేదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.కె.మాధవీలత సంబంధిత అధికారులు ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ స్పందన హాల్లో మార్చి మూడో తేదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం పై జిల్లా టాస్క్ ఫోర్సు కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ కె మాధవీలత మాట్లాడుతూ జిల్లా లో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి అన్నిశాఖల సమన్వయము తో పాటు గా స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా అందించవలసినదిగా ఆదేశించారు. జిల్లా లో 0-5 సంవత్సరముల పిల్లలు మొత్తం 190479 ఉన్నారన్నారు. వీరందరికీ పోలియో చుక్కలు అందించే దిశగా జిల్లాలో 1060 పల్స్ పోలియో బూత్ లు , బస్ స్టాండ్ లు, రైల్వే స్టేషన్ లు,వంటి ప్రాంతాల్లో ట్రాన్సిట్ టీంలు -60. మొబైల్ టీమ్స్ -47 ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. సంచార జాతులు , మైగ్రేషన్ జనాభా ఉన్న ప్రాంతా లు ,ఇటుక బట్టీలు, భవన నిర్మాణ ప్రాంతాలు వంటి 465హై రిస్క్ ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు.ఈ ప్రాంతాలలో 2694మంది పిల్లలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది వీరికి మొబైల్ టీంలు ద్వార పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింర్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, డిఆర్ఓ జి.నర్సింహులు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి డా , కె.వెంకటేశ్వర రావు, జిల్లాఇమ్యూ నై జేషన్ అధికారి ఎన్. రాజకుమారి ఇతర శాఖల జిల్లా అధికారులు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సేల్ టెంట్ జాన్ జోస్సఫ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని కాపాడుకుందాం

- బి.జె.పి.పార్టీ

వి.ఆర్.పురం,మేజర్న్యూస్:రంపచోడవరం నియోజకవర్గంలోఅభి వృద్ధి చేసింది ఏమీలేదని అవినీతి,అక్రమాలు, బెదిరింపులతో ఐదేళు కాలం గడిచిపోయిందని భారతీయ జనతాపార్టీ నాయకులు, పాయంవెంకయ్య, ముత్యాల రాంబాబు,ఆరోపించారు. సోమవారం, మండల కేంద్రంలో ప్రజాపోరు యాత్ర నిర్వహించారు. కడపత్రాల తో సంతలో ఉత్సాహంగా ప్రజలను చైతన్య పరిచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గ ప్రజల విముక్తి కోసం భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, వారు కోరారు. పోలవరం నిర్వాసితులకు న్యాయం జరగాలంటే బి.జె.పి.నీ బలపర్చాలని,వారువిజ్ఞప్తి చేశారు. ఈ ప్రజా పోరు యాత్రలో నాయకులు,కార్యకర్తలు,మోదీ అభిమానులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వారధులు వాలంటీర్లు - దవులూరి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాలు అందజేయడంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా వాలంటీర్లు తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు పేర్కొన్నారు. సోమవారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయం నందు వలంటీర్లకు సన్మాన కార్యక్రమం ఎంపిపి పెంకే సత్యవతి, జడ్పిటిసి గవరసాన సూరిబాబు, వైస్ ఎంపిపి మిరియాల రాజాల అధ్యక్షతన ఎంపిడిఓ ఎం.ఉషారాణి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి దవులూరి దొరబాబు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజలకు ఇంటి వద్దకు తీసుకువెళ్ళి అందజేయడంలో వలంటీర్లు చేసిన సేవలు మరువలేనివని, ఆయన పేర్కొన్నారు.అనంతరం వలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఎంపిడిఓ ఎం.ఉషారాణి తెలుపుతూ పెద్దాపురం మండలంలో 488 మందికి సేవా పురస్కారాలు అందజేయడం జరిగిందని, సేవా వజ్ర 2, సేవా రత్న 5, 471 మందికి సేవా మిత్ర అవార్డులు అందజేయడం జరిగిం దని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు దవులూరి సుబ్బారావు, ఇఓ & పిఆర్‌డి కె.రాజశేఖర్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

ఈనెల 27వ తేదీన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయంలో ఆరోగ్య శాఖ ఉద్యోగుల గ్రీవెన్స్ డే.

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ విభాగంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా ఈనెల 27వ తేదీ మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని డీఎంహెచ్వో డాక్టర్ కే వెంకటేశ్వర్ రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె .నివాస్ ఆదేశాల మేరకు మరియు ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా.పద్మావతి సూచనల మేరకు ఈనెల 27వ తేదీ మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయంలో జిల్లా పరిదిలో ఆరోగ్య శాఖలో పనిచేయుచున్న ఉద్యోగులలో ఎవరికైనా జీతాలకు సంబంధించిన సమస్యలున్న ఈనెల 27న జరిగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారిని వ్యక్తిగతంగా కలసి వినతి పత్రాన్ని అందజేయాలని డాక్టర్ కే వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

జిల్లా స్థాయిలో అందిన వినతులన్నిటిని విజయవాడ గొల్లపూడి లోని ప్రజా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయ శాఖ డైరెక్టర్ కార్యాలయానికి పంపించబడతాయని ఆయన ఆ ప్రకటనలో తెలియ చేశారు.

అందిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారాలు ఇవ్వాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రతి సోమవారం నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శు క్లా..డీఆర్వో డి.తిప్పే నాయక్, హౌసింగ్ పీడీ ఎన్.వి.వి.సత్యనారాయణ, డీఆర్‌డిఏ పీడీ కె.శ్రీరమణి, సీపీవో పీ.త్రీనాథ్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో రాంగోపాల్ లతో కలిసి హాజరై జిల్లాల నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు.

ఈ అర్జీలను సత్వరం పరిష్కారించ వలసిందిగా ఆయా శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-415 అర్జీలు వచ్చాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ అర్జీలను అన్ని గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.